నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 27 ఫిబ్రవరి 2026

పేజీలు 14

విఆర్ఏలు విధి నిర్వహణ

సర్టిఫికెట్లు సమర్పిస్తేనే వేతనాలు

పత్రికలో వచ్చిన వార్తకు ప్రతీకారం

ఐరాల తహశీల్దార్ ఆఫీసులో డిటి ఆదేశాలతో ఆందోళనలో విఆర్ఏలు

విఆర్ఏలకు తప్పని వేధింపులు

విఆర్ఓలపై వీడని వివక్షత

విఆర్ఓలు, విఆర్ఏలు వేతనాల కోసం ఎదురుచూపు

ఐరాల, (మేజర్ న్యూస్) జిల్లా ప్రభుత్వ ఉన్నత అధికార్లు పర్యవేక్షణ కరువైనందున ఐరాల మండలో విఆర్ఓ అధ్వార్యంలో విధులు నిర్వహిస్తున్న విఆర్ఏలుకు ప్రతి నెల వేతనాలు మంజూరు చేయాలంటే విఆర్ఓలు నుంచి విధులు సక్రమంగా నిర్వహించినట్లు ధృవీకరణ పత్రం సమర్పిస్తేనే నెల సరి జీతాలు మంజూరు చేస్తామని విఆర్ఏలను ఐరాల డిప్యూటీ తహశీల్దార్ ఆదేశించినట్లు సమాచారం. ఐరాల మండలంలో 18 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. మండలంలో 18 మంది వి ఆర్ ఓ లు, 30 మంది విఆర్ ఏలు అందులో 5 మంది వి ఆర్ ఓ లు ,19 మంది మహిళ విఆర్ఏలు విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఐరాల మండల రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ విఆర్ఓలు, విఆర్ఏ లపై పెత్తనం చేయిస్తున్నారని 2026 ఫిబ్రవరి 16 సోమవారం జాతీయతెలుగు దినపత్రిక సూర్యలో " ఐరాల తాహిశీల్దార్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ పెత్తనం" అనేశీర్షిక వెలువడిన సంఘటన విదితమే. దీనిని మనసులో పెట్టుకున్న డిప్యూటీ తహిశీల్దార్, జూనియర్ అసిస్టెంట్‌లు మండలంలోని వివిధ గ్రామీణ ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న విలేజ్ రెవెన్యూ అధికార్లు, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్‌లకు 2026 ఫిబ్రవరి 16 వతేది సోమవారం మండల రెవెన్యూశాఖ కార్యాలయంలో నిర్వహించే అత్యవసర సమావేశానికి హాజరు కావాలని డిప్యూటీ తహశీల్దార్ జూనియర్

మిగతా 5లో..



శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ప్రారంభం

తొలిరోజు శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయులు తెప్పపై విహారం

తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు గురువారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. తొలిరోజు శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామివారు పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు తిరిగి భక్తులను ఆశీర్వదించారు. వేదం, గానం, నాదం మధ్య తెప్పోత్సవం వేడుకగా జరిగింది. విద్యుద్దీపాలు, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి దర్శనమిచ్చారు.

సంజీవని ప్రాజెక్ట్ సమర్థవంతంగా

అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్: సంజీవని ప్రాజెక్ట్ సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు, గురువారం స్థానిక కలెక్టరేట్లోనే సమావేశ మందిరంలోపలమనేరు నియోజకవర్గానికి చెందిన డాక్టర్లతో నాల్గవ సమావేశం నిర్వహించి, డిజిటల్ నర్స్ సెంటర్ "సంజీవిని" ప్రాజెక్ట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంజీవిని సెంటర్ ద్వారా ఓపీ సేవలు, ఇంటి వద్ద నుంచే నియామక సేవలు హోమ్ అపాయింట్మెంట్ సర్వీసులు, అలాగే రిఫరల్ సేవలు అందించబడతాయని పేర్కొన్నారు. ఈ సేవలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ వీటిని వినియోగించుకునేలా చూడాలని సూచించారు.అలాగే వైద్య సేవల నాణ్యత మెరుగుపరచడానికి "టైమింగ్ ఫాలోఅప్" తప్పనిసరిగా చేయాలని తెలిపారు. పి సి సి తో సమన్వయం

చేసుకుని అన్ని లాగిన్లను హెల్త్ ఎక్స్ యాప్ విశ్లేషిస్తూ రెగ్యులర్ మానిటరింగ్ నిర్వహించాలని ఆదేశించారు. రోగుల ఫాలో-అప్ కార్యక్రమంలో భాగంగా ప్రతి డాక్టర్ సరైన మరియు పూర్తి డేటాను అన్ని లాగిన్లలో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.టి. సుధారాణి, డాక్టర్ వెంకటప్రసాద్,డాక్టర్ ప్రవీణ, కోఆర్డినేటర్ ప్రసాద్ వివిధ పీహెచ్‌సీ డాక్టర్లు పాల్గొన్నారు.

4 లో

గిట్టుబాటు ధర లేక బంతిపూలు..రోడ్డుపాలు..

వి.కోట మేజర్‌న్యూస్

గత నెలలో 20 నుంచి 30 రూపాయలు ఉన్న బంతిపూలు 5రోజుల వ్యవధిలోనే కిలో బంతిపూలు ఒక్క రూపాయికి. తగ్గడంతో దిక్కుతోచని స్థితిలో బంతిపూల రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. గత నెలలో ఆశాజనకంగా కనిపించిన ధరలు హఠాత్తుగా పాతాళానికి పడిపోయాయి.

కిలో బంతిపూలు రూపాయికి పలకడంతో కన్నీరు పెట్టుకున్న అన్నదాతలు

వైష్ణవ ఆగమాల తాత్విక పునాదులు

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: వైష్ణవ ఆగమాలు తాత్విక పునాదులని, విశిష్టాద్వైత సిద్ధాంతంతో వాటి అనుసంధానంతో దేవాలయ ఆరాధనలో భాగమశాస్త్రాలు శాశ్వత ప్రాధాన్యతని విశిష్టాద్వైత వేదాంత విభాగాధిపతి ప్రొఫెసర్ చక్రవర్తి రాఘవన్ తెలిపారు. ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఆఫ్ ఫర్ ద ఆర్ట్స్ ప్రాంతీయ కేంద్రం, జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో వైష్ణవ ఆగమ ఉపన్యాస శ్రేణిలో భాగంగా గురువారం రెండవ ఉపన్యాసం నిర్వహించారు. ఈ ఉపన్యాసానికి "శ్రీపాంచరాత్రాగమంలో పవిత్రోత్సవాంతర్గత ప్రాయశ్చిత్త విధానం" అనే అంశాన్ని ఎంపిక చేశారు. వైష్ణవ సంప్రదాయంలో పాంచరాత్ర ఆగమం ఒక ముఖ్యమైన ఆరాధనా విధానం. దేవాలయాలలో భగవంతుని ఆరాధన ఎలా చేయాలి పూజలో లోపాలు జరిగితే వాటిని ఎలా సరిదిద్దాలి వంటి విషయాలను ఈ ఆగమం వివరిస్తుంది. వేదమంత్రాలు చాల మధ్య ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఐజిఎన్‌సిఎ ప్రాంతీయ దర్శకులు డా. కె.టి.వి.రాఘవన్ స్వాగత ప్రసంగం ఇచ్చారు. భారతీయ దేవాలయ సంస్కృతిని కాపాడటంలో ఆగమ శాస్త్రాలకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. యువతలో సంప్రదాయాలపై అవగాహన పెంపొందించ డానికి ఈ ఉపన్యాస శ్రేణి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విశిష్టాద్వైత వేదాంత విభాగాధిపతి ప్రొఫెసర్ చక్రవర్తి రాఘవన్ అధ్యక్ష ఉపన్యాసం చేశారు. ఆయన వైష్ణవ ఆగమాల తాత్విక ప్రాముఖ్యత, విశిష్టాద్వైత సిద్ధాంతంతో వాటి అనుసంధానం, దేవాలయ ఆరాధనలో ఆగమాల పాత్రను ఆయన వివరించారు. ప్రధాన వక్తగా పద్మావతి అమ్మవారి ఆలయం సీనియర్ అర్చకులు, టీటీడీ ఆగమ సలహాదారులు ఉ.వే. కాండూరి శ్రీనివాసాచార్యులు ఉపన్యాసం అందించారు. ఆయన మాట్లాడుతూ దేవాలయాలలో నిత్యపూజలు, ఉత్సవాలు నిర్వహించే సమయంలో తెలియక జరిగే చిన్నపాటి దోషాల పరిహారం కోసం పవిత్రోత్సవం నిర్వహిస్తారని చెప్పారు. పవిత్ర మాలల సమర్పణ, మంత్రోచ్చారణ, హోమాది కర్మలు వంటి శాస్త్రోక్త విధానాలను వివరించారు. దేవాలయ పవిత్రత, కర్మపరిపూర్ణత కోసం ఈ ఉత్సవం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఉపన్యాసం అనంతరం జరిగిన ప్రశ్నోత్తర కార్యక్రమంలో పండితులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, భక్తులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం ముగింపులో అతిథుల సత్కారం శాంతి మంత్రాలతో ఘనంగా ముగిసింది.

సాయిరాం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఎగ్జిబిషన్ ప్రారంభం

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం కొండమిట్ట సాయిరాం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఎగ్జిబిషన్ ప్రారంభించడం జరిగింది. శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు చే పాఠశాల ఆవరణలో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. పాఠశాల కరస్పాండెంట్ మాలతి. హెచ్ ఎం చెంచుకృష్ణ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో కలిసి తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను వారి తల్లితండ్రులు, పుర ప్రజలు తిలకించి చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ స్కూల్ యాజమాన్యం చిన్న పిల్లలచే కూడా చక్కగా సైన్స్ ఫెస్టివల్ డే నిర్వహించారని అభినందించారు.

తమ్మినపట్నంలో అదాని ఫౌండేషన్‌చే వైద్య శిబిరం

చిల్లకూరు, మేజర్‌న్యూస్: తమ్మినపట్నం గ్రామంలో కృష్ణపట్నం పోర్టు అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గురువారం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌లో 205 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యులు సూచన మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో నెల్లూరు అపోలో హాస్పిటల్స్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ దివాకర్ రెడ్డి, ఆర్థోపెడిషియన్ సర్జన్ డాక్టర్ విక్రమ్ రెడ్డి అదానీ ఫౌండేషన్ డాక్టర్ సిహెచ్ సుహర్షన్ రెడ్డి ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించరు. శిబిరాన్ని నిర్వహించి నందుకు గ్రామస్తులు అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీకృష్ణదేవరాయలు జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- జాతీయ కాపు సంఘం ప్రధాన కార్యదర్శి గోపి రాయల్

రామచంద్రపురం, మేజర్‌న్యూస్: శ్రీకృష్ణదేవరాయల జయంతిని వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జాతీయ కాప సంఘం ప్రచార కార్యదర్శి గోపిరాయిల్ అన్నారు గురువారం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ అన్వర్ భాషను కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలిజ కాపు కులాల ఆరాధ్య దైవం శ్రీకృష్ణదేవరాయలను కొనియాడారు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన ప్రాచీన రాజుల జాబితాలో శ్రీకృష్ణదేవరాయల పేరు చేర్చికపోవడం బాధాకరమన్నారు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ లు జోక్యం చేసుకొని శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి జయంతులను అధికారికంగా నిర్వహించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు జెడ్ జగన్ చిరంజీవి రాయులు ఈశ్వరరాయ్నరేంద్ర రాయలు ధనంజయలు రాయల్ తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకం ఆలయంలో ఆన్లైన్ సేవలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలి

ఆలయ ఈవో పెంచల కిషోర్, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మెన్ వి.సురేంద్ర బాబు

ఐరాల, (మేజర్‌న్యూస్), కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో భక్తులు సౌకర్యార్థం ప్రతిరోజు నిర్వహించే స్వామి వారి దర్శనం, సేవలు, ప్రసాధములు ,వసతి గదులు తదితర సేవలు,వసతులు భక్తులకు సందుబాటులో ఉన్నాయని, ఈఅవకాశాన్ని పలువురుభక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఈవో పెంచల కిషోర్,ఆలయ ట్రస్టుబోర్డు చైర్మెన్ వి.సురేంద్ర బాబులు పేర్కొన్నారు. భక్తులు https://www.srikakulam adevarthanam.org, https://www. aptempules.org అధికారిక వెబ్ సైట్ ను భక్తులు సందర్శించాలని వారు కోరారు. అదేవిధంగా ఆన్లైన్ అండ్ వాట్సాప్ నెంబరు: 9552300009 ద్వారా దర్శనం టికెట్లు ,ఆర్జిత సేవలు, ప్రసాదములు, వసతి బుకింగ్ చేసుకొనే వెసులుబాటు భక్తులకు కల్పించామని అన్నారు. కావున ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్న భక్తులకు ఈసదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ ,ఆలయ ట్రస్టు బోర్డు చైర్మెన్ వి. సురేంద్ర బాబులు విజ్ఞప్తి చేశారు.

తిరుమల శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

తిరుమల, మేజర్‌న్యూస్: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు గురువారం ఉదయం దర్శించుకున్నారు. వీరిలో తెలంగాణ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ,డాన్స్ మాస్టర్ లారెన్స్, సినీనటి మనిషా శ్రీ తదితరులు ఉదయం వీఐపీ విరామ సమయంలో దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శన అనంతరం వీరికి ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలకగా టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

రాయలసీమ రీజియన్ బిఆర్సి యాజమాన్యుల శిక్షణ కార్యక్రమం

- ఇన్పుట్స్ తయారీ విధాన శిక్షణ
- ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సందర్శన
- మహిళా సంఘ సభ్యులతో ప్రకృతి వ్యవసాయంపై బిఆర్సి యాజమాన్యులు ముఖాముఖి

రామచంద్రపురం, మేజర్ న్యూస్: నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫామింగ్ కార్యక్రమంలో భాగంగా రాయలసీమ రీజనల్ (తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, అనంతపురం ,సత్యసాయి నంద్యాల, కర్నూలు) 8 జిల్లాల బిఆర్సి (బయో ఇన్పుట్స్ రిసోర్స్ సెంటర్) శిక్షణ కార్యక్రమం తిరుపతి జిల్లా డి ఆర్ డి ఏ కార్యాలయంలో 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఐదు రోజులు శిక్షణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సాధికార సంస్థ తిరుపతి జిల్లా డిపిఎం షణ్ముగం ఆధ్వర్యంలో జరుగుతుంది. శిక్షణ కార్యక్రమంలో గురువారం మూడవ రోజులో భాగంగా తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామంలోని అయ్యప్ప నాయుడు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను బిఆర్సి యాజమాన్యులు 64 మంది సందర్శించారు. ఉదయం ఏటీఎం మోడల్ లో విత్తనాలు, పలు రకాల నారు నాటడం చేశారు. ప్రకృతి వ్యవసాయ విధానాల్లో భాగంగా ముఖ్యంగా ఇన్పుట్స్ తయారీలో భాగంగా ఘనజీవామృతం, జీవామృతం, బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం, దశపర్ని కషాయాలు మరియు పంచగవ్య తయారు చేయు విధానాలను ప్రత్యక్షంగా చేశారు. చెరుకులో వినూత్నంగా ప్రయోగంలో భాగంగా ఆకుకూరలు, కూరగాయలు విత్తనాలు నాటారు. పిఎండిఎస్ విత్తనాలను వెదజల్లారు. బిఆర్సి యాజమాన్లకు పూర్తిస్థాయిలో కషాయాలు తయారీ విధానాన్ని ప్రకృతి వ్యవసాయ రైతు అయ్యప్ప నాయుడు, బి ఆర్ సి ట్రైనర్స్ క్షుణ్ణంగా వివరించారు. మధ్యాహ్నం గ్రామంలోని మహిళా సంఘా సభ్యులతో ప్రకృతి

వ్యవసాయంపై బి ఆర్ సి యాజమాన్యులు ముఖాముఖి చర్చించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు అడిషనల్ డి పి యం పట్టాభిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ మిషన్ ప్రకృతి వ్యవసాయం విస్తరణలో భాగంగా ప్రతి పంచాయతీలోనూ ఇంపుట్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్య ఉద్దేశంతో బి ఆర్ సి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నదని , బి ఆర్ సి యాజమాన్యులు ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తారని ప్రతి ఒక్క రైతుకి ప్రకృతి వ్యవసాయ విధానాలు కషాయాలు గ్రూప్ ప్రమోటర్స్ గ్రామపంచాయతీ స్థాయినించే వృద్ధి చెందే విధంగా వివరించాలని సూచించారు. మహిళా సంఘ సభ్యులు ప్రతి ఒక్కరు వారి ఇంటిదగ్గర పెరటి తోటల పెంపకంతో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించాలని తద్వారా కుటుంబంలోని అందరి ఆరోగ్యం బాగుంటుందని, వెలుగు సంఘాల అత్యున్నత స్థాయికి చేరాయి అంటే మహిళలతోనే సాధ్యమైందని, ముఖ్యంగా ప్రభుత్వాలు మహిళా సాధికారతోనే ప్రకృతి విస్తరింప చేయాలని మహిళా సంఘాల సభ్యులను ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలను సమన్వయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నాగేశ్వరరావు, వై ఈ ఎల్ నాగేంద్ర, వెలుగు సిసి రమేష్, ఎం పి ఎం ఎంటి సత్యనారాయణ,, బి ఆర్ సి యజమానులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చుక్కల నిడిగిల్లు ఎస్టీ కాలనీ శివాలయం నిర్మాణానికి భూమి పూజ

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి మండలం చుక్కల నిడిగల్లు గ్రామ పంచాయతీ చుక్కలు నిడిగల్లు ఎస్టీ కాలనీలో శివయ్య దేవాలయం నిర్మాణం నకు గురువారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. బాలలయం కార్యక్రమం నిర్వహించి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి నరసింహమూర్తి. శ్రీకాళహస్తి ఎక్సైజ్ సీఐ లావణ్య. ఐసిడిసి ప్రాజెక్టు అధికారి దుర్గా ప్రియాంక బోడి దేవాలయం కమిటీ సభ్యులు. అర్చకులు నిర్వహించారు. సుగంధ ద్రవ్యాలతో స్వామికి పూజలు నిర్వహించి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. 500 సంవత్సరాలు చరిత్ర కలిగిన పురాతన కాలమైన ఆలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో శివయ్యకు నీడ కలిగినందుకు చుక్కలు నిడగల్లు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

పేటలో కనిపించని ఫుడ్ సేఫ్టీ అధికారులు !

సూళ్లూరుపేట, మేజర్న్యూస్: సూళ్లూరు పేట పురపాలక సంఘంలో టీ. స్టాల్స్, బేకరీలు, పాస్ట్ ఫుడ్ సెంటర్లను తనిఖీ చేసే ఫుడ్ సేఫ్టీ అధికారులు వచ్చి ఎవరిపైనా చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించక పోవడంతో బస్టాండ్ సెంటర్లో ఉన్న టీ. స్టాల్స్ లో నాణ్యత లేని టీ పొడి, కాఫీ పొడి, ప్యాకెట్ పాలల్లో పిండి కలుపుతున్న టీ తాగే వారి నోటి నుంచే వచ్చే మాటలు విరివిగా వినిపిస్తున్నాయి. అదే విధంగా భ్యాకీరీలలో కాలం చెల్లిన కేక్లు అందులో వాడిన నూనె వాడుతున్నారన్న ఆరోపణలు మెండుగా వినిపిస్తుండడమే కాదు చాలా మంది తగాదాలు వేస్తున్నప్పటికి తీరు మార్చుకోవడం లేదు . అంతే కాదు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఎక్కవ మంది వాడే నూనెలు, చికిన్ ' వేస్టు ముక్కలతో ఫ్రెడ్ రైస్ వేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇంత జరుగుతున్నప్పటికి ఇటు డివిజన్ పరిధిలోని ఫుడ్ ఇన్స్ స్పెక్టర్ ' కాని అటు జిల్లా స్థాయిలో ఉన్న ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వాహణ లోపంతో ప్రతి దాంట్లో కల్తికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇక నైనా జిల్లా అధికారులు చొరవ తీసుకుని అప్పడప్పుడు తనిఖీలు చేపట్ట వలసిన అవసరం ఎంతైనా ఉంది.

జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు ప్రారంభం

– జనసేన పార్టీ నాయకులు పేట బ్రదర్స్ మిత్ర బృందం

శ్రీకాళహస్తి, మేజర్న్యూస్: జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం రాష్ట్రమంతటా ప్రారంభం సందర్భంగా జనసేన పార్టీ నాయకులు పేట బ్రదర్స్ మిత్ర బృందం ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకాళహస్తి జనసేన పార్టీ అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమానులు సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అనేది ఒక సామాజిక బాధ్యత కలిగినటువంటి పార్టీ, ప్రజల పట్ల నిలబడేటువంటి పార్టీ, మన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ప్రజలకు చేసేటువంటి సహాయ, సహకారాలలో మనం అందరం కూడా భాగస్వాములై మన వంతుగా సభ్యత్వం ద్వారా జనసేన పార్టీ సిద్ధాంతాలకు కృషి చేయాలని తెలపడం జరిగింది, సభ్యత్వం రుసుము 400 రూపాయలు దీని ద్వారా సభ్యత్వం తీసుకున్నటువంటి వ్యక్తికి ప్రమాదవశాత్తు ఏమైనా జరిగినట్లయితే 5 లక్షల భీమా కూడా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆ కుటుంబానికి అండగా తన వంతు సహాయంగా ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు పాల్గొనడం జరిగింది.

పదిలో మంచి ఉత్తీర్ణత సాధించాలి

పెద్దపంజాణి, మేజర్న్యూస్: రాబోవు పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని పెద్దపంజాణి తహశీల్దార్ రామ్మూర్తి అన్నారు. గురువారం కరసనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి, రాబోవు పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించడం గురించి విద్యార్థులతో, ఉపాధ్యాయులతో చర్చించి తగు సూచనలిచ్చారు.

బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ కన్నంబాకం రవికుమార్

తడ, మేజర్న్యూస్ : తడ మండలం తహసీల్దార్ గా కన్నంభాకం రవికుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహించిన ఆయనకు జిల్లా కలెక్టర్ తాజా ఉత్తర్వుల మేరకు తడ మండలం తాసిల్దార్గా నియామకం లభించింది. తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది సమక్షంలో కన్నంబాకం రవికుమార్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ పరిపాలనను పారదర్శకంగా నిర్వహిస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని అన్నారు. మండల ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడమే తన ప్రాధాన్యమని పేర్కొన్నారు. తడ తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

70 ఏళ్ల వెలుగుల చరిత్రకు సొంత కార్యాలయ భవనం లేని దుస్థితి

– సూళ్లూరుపేట పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ భూమి ఉన్న 70 ఏళ్ల నుండి సొంత విద్యుత్ భవనం లేదు

సూళ్లూరుపేట, మేజర్న్యూస్: సూళ్లూరుపేట పట్టణ , గ్రామీణ ప్రాంత ప్రజలకు విద్యుత్ సేవలు అందిస్తున్న విద్యుత్ శాఖకు దాదాపు 70 ఏళ్ల చరిత్ర ఉంది. కాలక్రమేణా గ్రామాలు పట్టణాలుగా మారాయి, జనాభా పెరిగింది, పరిశ్రమలు ఏర్పడ్డాయి, ఆధునిక సదుపాయాలు విస్తరించాయి. కానీ ప్రజలకు నిరంతరం వెలుగులు పంచుతున్న ఈ శాఖకు మాత్రం ఇప్పటికీ సొంత కార్యాలయ భవనం లేకపోవడం ఆశ్చర్యకరమైన విషయంగా మారింది. ప్రారంభ దశలో కొద్ది మంది సిబ్బందితో, పరిమిత వనరులతో ప్రారంభమైన విద్యుత్ విభాగం, నేడు వందలాది ట్రాన్స్‌ఫార్మర్లు, వేలాది కనెక్షన్లు, పరిశ్రమలు, వ్యవసాయ పంపులు నిర్వహించే స్థాయికి ఎదిగింది. సేవల విస్తృతి పెరిగినా, మౌలిక వసతులు మాత్రం అదే స్థాయిలో నిలిచిపోయాయి. అద్దె భవనాల్లోనే కార్యాలయాలు నడుపుతూ, పరిమిత స్థలంలో సిబ్బంది ఇబ్బందులు పడుతూ విధులు నిర్వర్తిస్తున్నారు. సొంత భవనం లేకపోవడంతో పత్రాల భద్రపరిచే వ్యవస్థ సరిగా లేకపోవడం, వినియోగదారులకు సరైన కూర్చునే సదుపాయం లేకపోవడం, సిబ్బందికి అవసరమైన సాంకేతిక పరికరాలు అమర్చుకునే స్థలం లేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించి సొంత కార్యాలయ భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. 70 ఏళ్లుగా వెలుగులు పంచుతున్న శాఖకు కనీసం ఒక సొంత చిరునామా ఇవ్వడం సముచితం కాదా అనే ప్రశ్న సామాన్య ప్రజల్లో వ్యక్తమవుతోంది. వెలుగుల చరిత్రను గర్వంగా చెప్పుకునే ఈ శాఖకు, ఇప్పుడు అవసరం కొత్త భవనం రూపంలో ఒక స్థిరమైన ఆధారం. ప్రజల ఆశలు, సిబ్బంది అవసరాలు నెరవేర్చేలా త్వరితగతిన చర్యలు తీసుకుంటేనే ఈ దుస్థితికి ముగింపు పలికే అవకాశం ఉంది.

"డ్రగ్స్‌కు నో చెప్పాలి – చదువుకు యెస్ చెప్పాలి"

– కుప్పం రూరల్ ఎస్సై రామకృష్ణ

కుప్పం, మేజర్న్యూస్: విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా డ్రగ్స్‌కు నో చెప్పాలి – చదువుకు యస్ చెప్పాలని కుప్పం రూరల్ ఎస్సై రామకృష్ణ తెలిపారు.యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్ అనే మహమ్మారి పై గట్టిగా గళమెత్తుతూ పొన్నూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డ్రగ్స్ అవగాహన కార్యక్రమంను ప్రధానోపాధ్యాయులు భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుప్పం రూరల్ ఎస్సై రామకృష్ణ మరియు ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షులు ఎంపీ ప్రకాష్ హాజరై విద్యార్థుల్లో చైతన్యం నింపారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ–డ్రగ్స్ వైపు అడుగు వేస్తే అది జీవితాన్ని చీకటిలోకి నెట్టేస్తుందని, ఆరోగ్యం నాశనం అవుతుందని, కుటుంబ గౌరవం కోల్పోతారని, చట్టపరమైన కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. "ఒక్క తప్పు నిర్ణయం మీ భవిష్యత్తును శాశ్వతంగా దెబ్బతీస్తుంది" అని హెచ్చరించారు. అనంతరం ఎంపీ ప్రకాష్ మాట్లాడుతూ "విద్యార్థులారా... బాధ్యత లేకుండా తిరిగితే భవిష్యత్తు మసక బారుతుంది. కానీ క్రమశిక్షణతో చదివితే మీరు ఎదుగుదల శిఖరాలు అధిరోహిస్తారు. మీ తల్లిదండ్రుల కలలు నెరవేర్చే బాధ్యత మీదే" అని పిలుపునిచ్చారు. రాబోయే ఎస్.ఎస్.ఎల్.సి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. భయపడకుండా ధైర్యంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా "డ్రగ్స్‌కు నో చెప్పాలి చదువుకు యెస్ చెప్పాలి" అనే సందేశం ఘనంగా వినిపించబడింది. ప్రధాన ఉపాధ్యాయులు,బృందం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మ్యూజిక్ థెరపీపై వర్క్ షాప్

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: పద్మావతి మహిళా వర్సిటీ లోని సంగీత, నృత్య, లలిత కళల విభాగం ఆధ్వర్యంలో పీఎం ఉషా యాక్టివిటీలో భాగంగా మ్యూజిక్ థెరపీ వర్క్ షాప్ ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిబెటియన్ సౌండ్ హీలింగ్ టీచర్, థెరపిస్ట్ మంజుల సింగ్, డా విజ్ఞేశ్వరన్ సౌండ్ థెరపీ గురించి థెరఫీని చేయించారు. అందులో స్ట్రెస్ గురించి ఫోన్ లో ఆటలను ఆడించి సౌండ్ థెరపీకి సంబంధించిన వాద్యాల గురించి వాటిని ఎలా వాయిస్తారో తెలియజేశారు. సాధనా మెళకువలను విద్యార్థులు ఎలా సాధన చేయాలో వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య ఆర్ ఉష, ఇంచార్జి డీన్ ఆచార్య కిరణ్ ప్రసాద్ విచ్చేసి ఇలాంటి వర్క్ షాప్స్ ను చేయడం వల్ల స్ట్రెస్, బిపి నుంచి విద్యార్థినులు పరీక్ష సమయంలో రాకుండా కాపాడేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఇలాంటి మరిన్ని వర్క్ షాప్ లు ద్వారా మ్యూజిక్ తెరపి గొప్పతనాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. వర్క్ షాప్ కు కృషిచేసిన ఆర్ఎన్ఎస్ శైలేశ్వరి, డాన్స్ ఫ్యాక్టరీ హిమబిందుకు అభినందనలు తెలిపారు. ఈ వర్క్ షాప్ కు సోషల్ సైన్సెస్, సైన్సెస్, ఫార్మసీ, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్స్ నుంచి 150 మంది విద్యార్థినులు హాజరయ్యారు.

శ్రీకాళహస్తీశ్వర ఆలయ నిత్య అన్నదానానికి విరాళం

శ్రీకాళహస్తి, మేజర్న్యూస్: మహా రాష్ట్ర రాష్ట్రం బారామతి వాస్తవ్యులు లలిత్ తాంతియా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నిర్వహించబడుచున్న నిత్యాన్నదాన పథకానికి 51,000 రూపాయలు ఆలయ ఏపీఆర్ఓ రవికి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు వారికి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు.

మెగా కబడ్డీ టోర్నీ మొదటి విజేతగా తడ బాయ్స్ హైస్కూల్ జట్టు

తడ, మేజర్ న్యూస్: మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం సూళ్లూరుపేట మండలంలోని కోటపోలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని 26 పాఠశాల నుంచి జట్లు పాల్గొన్నారు. ఈ పోటీల్లో బాలురు విభాగంలో ప్రథమ స్థానంలో తడ బాయ్స్ హై స్కూల్ జట్టు, రెండవ స్థానంలో మన్నారు పోలూరు హై స్కూల్ జట్టు, మూడవ స్థానంలో జడ్పీహెచ్ఎస్ కారిపాకం జట్టు విజయం సాధించాయి. అదేవిధంగా బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో తడ మండలం వాటంబేడు హైస్కూల్ జట్టు , రెండవ స్థానంలో తడ బాలికల హైస్కూల్ జట్టు, తృతీయ స్థానంలో జి ఎస్ ఆర్ బాలికల హైస్కూల్ గూడూరు గెలుపొందాయి. పోటీల్లో గెలుపొందిన జట్లకు మోడ్లేజ్ ఇండియా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి భాస్కర్ , కోటపోలు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ క్లస్టర్ మేనేజర్ ఆనంద్ , కోఆర్డినేటర్ సుమంత్, ఎస్ జి ఎఫ్ ఐ సులూరుపేట డివిజన్ కోఆర్డినేటర్ సన్నాయి భాస్కర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈటోర్నమెంట్లో బెస్ట్ రైడర్ గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తడ నుంచి వి గోకుల్ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తడ బాయ్స్ హై స్కూల్ పీడీ రేవంత్ కుమార్, కోచ్ చంద్రశేఖర్, మ్యాజిక్ బస్ జడ్పీ బాయ్స్ హై స్కూల్ కోచ్ మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ మెగా కబడ్డీ టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తడ జట్టును ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి హరిత మరియు పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

త్వరలో ఐటిఐ కళాశాలకు మౌలిక వసతులు కల్పిస్తాం

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు / విజయపురం, మేజర్‌న్యూస్: త్వరలో ఐటిఐ కళాశాలకు కావలసిన అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం విజయపురం మండలంలో ప్రధాన కేంద్రంలో ఉన్న ఐటిఐ కళాశాలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఐటిఐలో, ఎలక్ట్రికల్, పిట్టర్, ఆటోమొబైల్, మోటార్ మెకానిక్, కార్పెంటర్, సివిల్ ట్రేడ్‌లను, డీజిల్ మెకానిక్ వివిధ సెక్షన్లోనూ జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలి, ఈ కోర్సులు సద్వినియోగం చేసుకొని మంచి ఉద్యోగాలు పొందాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు మీ పైన ఎన్నో ఆశలు పెట్టుకుని ఉన్నారని వారి ఆశయాలను మీరు నెరవేర్చాలని తెలిపారు. ఈ కళాశాలకు కావలసిన అన్ని మౌలిక వసతులు త్వరలో పూర్తి చేస్తామని అందుకు సంబంధించిన నిధులు ఎంత మేర అవసరమో నివేదికలు అందజేయాలని కలెక్టర్ ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. శిక్షణ నాణ్యతను మెరుగుపరచి విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపల్ కాలభైరవ, లెక్చరర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర లేక బంతిపూలు రోడ్డు పాలు

మూట 50 రూపాయలు కూడా పలకని బంతిపూలు

కోసిన కూలి కూడా గిట్టుబాటు ధర లేక రోడ్డుపాలైన బంతిపూలు... లబోదిబో మంటున్న రైతులు

వి.కోట, మేజర్‌న్యూస్: వి.కోట మండలరైతులకు కంటతడి పట్టిస్తున్న బంతిపూలు కిలో బంతిపూలు రూపాయికి పలకడంతో కన్నీరు పెట్టుకున్న అన్నదాతలు గత నెలలో 20 నుంచి 30 రూపాయలు ఉన్న బంతిపూలు 5రోజుల వ్యవధిలోనే కిలో బంతిపూలు ఒక్క రూపాయికి. తగ్గడంతో దిక్కుతోచని స్థితిలో బంతిపూల రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. గత నెలలో ఆశాజనకంగా కనిపించిన ధరలు హఠాత్తుగా పాతాళానికి పడిపోయాయి.గత నెలలో కిలో బంతిపూలు రూ.30 నుంచి 40 పలకగా ప్రస్తుతం రూ.1కి పడిపోయింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2000ఎకరాల్లో వివిధ రకాల పూల తోటలను సాగుచేస్తున్నారు. కుప్పం వీకోట పలమనేరు పుంగనూరు. మదనపల్లె. బైరెడ్డిపల్లి తదితర మండలాల్లో గ్రామాల్లో పూలతోటలు సాగు చేస్తున్నారు. ఇక చామంతి పూల ధరలు సరిగ్గా రెండు వారాల కిందట కిలో రూ.90నుంచి వంద దాకా ఉండేవి. ప్రస్తుతం కిలో రూ.20నుంచి రూ.30 ధరతో అమ్ముడు పోతున్నాయి. అవికూడా వ్యాపారులు తీసుకురమ్మంటేనే కోత కోస్తున్నారు. లేకపోతే కోత కోసే పరిస్థితి కూడా లేదని చామంతి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కోసిన పూలను నెల్లూరు, గుంటూరు, విజయవాడ చెన్నై, బెంగళూరు తదితర ప్రాంతాలకు ఎగుమతి చేసేవారు. ధరలేకపోవడంతో రైతులే వ్యాపారులకు ఫోన్లు చేసి తమ పంటను కొనుగోలు చేయాలని బతిమాలుతున్నారు. నాలుగు నెలల పంటకాలం ఉండే బంతిపూలు, చామంతిని ఎకరాలో సాగు చేయాలంటే లక్ష రూపాయల దాకా పెట్టుబడి పెడుతున్నట్లు రైతులు చెబుతున్నారు. దిగుబడి ఎకరాకు ఐదారు టన్నుల మేర వస్తోంది. గత ఏడాది ధర బాగుండటంతో ఈ ఏడాది మండలంతో పాటు ఇతరప్రాంతాల్లో బంతిపూలు చామంతిపూల సాగు విస్తీర్ణం బాగా పెరిగింది. దీంతో దిగుబడి పెరిగి పూలకు డిమాండ్ లేక ధర తగ్గినట్లు వ్యాపారులు చెబుతున్నారు. మంచి ముహూర్తాలు ఉన్నప్పటికీ పూలకు గిరాకీ ఎందుకు తగ్గిపోతుంది.చామంతి పూల ధరలు ఇలాగే కొనసాగితే రైతులు నష్టాలుపాలవడం తప్పదు. ఇకనైనా సంబంధిత ప్రభుత్వం రైతుల పైన జాలి చూపించాలని రైతుల ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. ఇలాగే అయితే రైతులు ఆత్మహత్యలుగా చేసుకోవాలని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు.

కాణిపాకం ఆలయంలో ఆన్‌లైన్ సేవలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలి

ఆలయ ఈఓ పెంచల కిషోర్.. ఆలయ ఛైర్మెన్ వి.సురేంద్ర బాబు

ఐరాల, మేజర్‌న్యూస్: కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో భక్తులు సౌకర్యార్థం ప్రతిరోజు నిర్వహించే స్వామి వారి దర్శనం, సేవలు, ప్రసాధములు, వసతి గదులు తదితర సేవలు, వసతులు భక్తులకు సందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని పలువురు భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఈఓ పెంచల కిషోర్, ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ వి.సురేంద్ర బాబులు పేర్కొన్నారు. పలువురు భక్తులు అధికారిక వెబ్‌సైట్‌ను భక్తులు సందర్శించాలన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ అండ్ వాట్సాప్ నెంబరు: 9552300009 ద్వారా దర్శనం టికెట్లు, ఆర్జిత సేవలు, ప్రసాదములు, వసతి బుకింగ్ చేసుకొనే వెసులుబాటు భక్తులకు కల్పించామన్నారు. కావున ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్న భక్తులకు ఈసదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయఈఓ కె.పెంచల కిషోర్, ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ వి.సురేంద్ర బాబులు విజ్ఞప్తి చేశారు.

పరిశ్రమల ఏర్పాటుకు భూములను పరిశీలించిన జేసీ

ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని 56 కనికాపురం పాతపాలెం జిఎంఆర్.పురం గ్రామాల పరిధిలో పరిశ్రమలో ఏర్పాటుకు చిత్తూరు జిల్లా జెసి ఆదర్శ్ ఆర్డిఓ శ్రీనివాసులు ఏపీఐఐసీ జిల్లా అధికారి సుబ్బారావుతో కలిసి భూములను పరిశీలించారు. జేసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి లక్ష్యంగా పరిశ్రమలను నెలకొల్పాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆదేశానుసారం మండలంలోని పరిశ్రమల ఏర్పాటు కనువైన భూమిని గుర్తిస్తామన్నారు అందులో భాగంగా రెవెన్యూ సిబ్బందితో కలిసి భూములను పరిశీలించడం జరిగిందన్నారు అదేవిధంగా చిత్తూరు తర్చూరు జాతీయ రహదారిలో పరిశ్రమలు నెలకొల్పితే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కార్యక్రమానికి ఎస్ఆర్ పురం మండల తహసీల్దార్ లోకనాథ పిల్లై మండల సర్వేయర్ సురేష్ పాల్గొన్నారు.

సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు

యువత దేశనిర్మాతలుగా మారాలి : డా.పి.వి.లక్ష్మయ్య

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: కమశిక్షణతో కూడిన విద్యా సరైన మార్గదర్శకత్వం సామాజిక బాధ్యత కలిగిన గ్రామీణ యువతను భవిష్యత్ పరిపాలకులుగా దేశనిర్మాతలుగా తీర్చిదిద్దవచ్చని రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్, సివిల్ సర్వీస్ అభ్యర్థుల మార్గదర్శకులు డా.పి.వి.లక్ష్మయ్య అన్నారు. సివిల్ సర్వీసెస్‌కు రాణించాలన్న అభ్యర్థులకు వెటర్నరీ అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ పి.జగపతి రామయ్య ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. గురువారం వెటర్నరీ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సివిల్ సర్వీసెస్ అభ్యర్థుల మార్గదర్శకులు డా.పి.వి.లక్ష్మయ్య ప్రధాన వక్తగా పాల్గొని సమగ్ర సివిల్ సర్వీసెస్ అవగాహనపై అవగాహన కల్పించారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలతో పాటు, ఏపీ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలపై విద్యార్థులలో అపోహలను తొలగించి వారి తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కార్యక్రమానికి ఎస్వి వెటర్నరీ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ జె.వి.రమణ హాజరై యువతను ప్రజాసేవ వైపు దారితీసే కార్యక్రమాన్ని అభినందించారు. విసి, జగపతిరామయ్య యువశక్తి సాధికారత విద్యా మార్పు కోసం కృషి చేస్తున్న బి.రవికుమార్, డాక్టర్ పివి.లక్ష్మయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యురాలు డా.గీత, ఏపీ స్టేట్ వెటర్నరీ కౌన్సిల్ సభ్యులు డా.స్వామిబాబు, పారా అసోసియేషన్ ఫర్ రూరల్‌డెవలప్మెంట్ ప్రతినిధులు భాగవతుల రవికుమార్, రమేష్, చెరుకూరి సతీష్, వెంకట రెడ్డి, రాయలసీమ ప్రాంతం నలుమూలల నుంచి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

యర్రావారి పాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరళ తెలిపారు. ఆమె మాట్లాడుతూ 2026-27 విద్యాసంవత్సరానికి గాను ప్రభుత్వం 6వ తరగతిలో చేరే విద్యార్థు లకు ఏప్రిల్ 12వ తారీఖున ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోందన్నారు. ఆదర్శ పాఠశాలలో చేరే విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఐదో తరగతి స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష ఉంటుందన్నారు. ఓసీ, బీసీ కులాలకు చెందిన విద్యార్థులు 01-09-2014 నుండి 31-06-2026, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 01-09-2012 నుండి 31-06-2016 మధ్య పుట్టిన వారై ఉండాలన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో గత రెండు విద్యా సంవత్సరాల్లో ఒక ఏడాది చదివి ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు మార్చి 31 వ తేదీ లోపల ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని పత్రాలను ఆదర్శ పాఠశాలలో చేర్చాలన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులకు రూ. 200, ఎస్సీ, ఎస్టీలకు రూ.125 పరీక్షా ఫీజును ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆరవ తరగతి ప్రవేశంపై కనీస మార్కులు ఓసీ, బీసీ విద్యార్థులకు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 30 మార్కులు రావాలన్నారు. వివరాల కొరకు ఆదర్శ పాఠశాలను సంప్రదించాలని సూచించారు. కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

10వ తరగతి విద్యార్థినులకు ఘనంగా వీడ్కోలు

బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులకు గురువారం వీడ్కోలు కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు దేశమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి హాజరయ్యారు. పురోహితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపాధ్యాయులు విద్యార్థినులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు దేశమ్మ మాట్లాడుతూ ఇంతవరకు అభ్యసించిన పాఠ్యాంశాలను మరింత బలపరుచుకొని రానున్న పబ్లిక్‌పరీక్షల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. మంచి మార్కులు సాధించి పాఠశాలకు, మీతల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు విద్యార్థినులకు భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

వీఆర్ఏలు విధినిర్వహణ సర్టిఫికెట్లు సమర్పిస్తేనే వేతనాలు

(మొదటిపేజీ తరువాయి)

అసిస్టెంట్లు ఆదేశించినట్లు తెలిచింది. దీంతో సమాచారం అందిన విఆర్ఓలు, విఆర్ఏలు హుటాహుటీన 38 మంది సమావేశానికి హాజరైనారు. మిగిలిన 10 మంది విఆర్ఓలు, విఆర్ఏలు వివిధ రకాల కారణాలతో సమావేశానికి హాజరుకాలేదని తెలిచింది. ఈసమావేశం లో రెవెన్యూశాఖ అధికార్లు మాట్లాడుతూ ఆఫీసు సమాచారాన్ని పత్రిక విలేఖరికి ఎవ్వరు చెప్పారు. మర్యాదగా స్వచ్ఛందగా ఒప్పుకోవాలని లేపక్షంలో విచారణ జరిపి వ్యక్తిలను గుర్తించిన తరువాత శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరికిలు జారీచేసినట్లు తెలిస్తోంది. సమావేశానికి హాజరైన విఆర్ఓలు, విఆర్ఏలు మేము ఎవ్వరు పత్రికవిలేఖరికి చెప్పలేదనిచెప్పినట్లు సమాచారం.

దీనికి మనసులో పెట్టుకొన్న డిప్యూటీ తహశీల్దార్, జూనియర్ అసిస్టెంట్‌లు కలసి మండలంలో రెవెన్యూ గ్రామాలలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏలు ఫిబ్రవరి నుంచి ప్రతి విఆర్ఏ విఆర్ఓ దగ్గర నెల రోజులు పూర్తిగా సక్రమంగా విధులు నిర్వహించినట్లు దృవీరకరణ పత్రం తీసుకొని ఆఫీసులో సమర్పిస్తేనే జీతాలు బిల్లులు పెట్టతామని ఆదేశించినట్లు తెలిసింది. ఇప్పటికే పలువురు విఆర్ఏలు విఆర్ఓల నుంచి ధృవీకరణ పత్రాలు సమర్పించడం గమనార్హం. విఆర్ఏలకు జీతాలు పెట్టాలంటే విఆర్ఓల నుంచి దృవీరకరణ పత్రాలు సమర్పించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందా లేదా విఆర్ఏలపై ఉన్న ప్రతీకారం తీర్చుకోవడానికి ఈ ఆదేశాలు జారీ చేశారా? అన్న సంఘటనపై విఆర్ఏలు అర్థంకాని పరిస్థితిలో పడిఉన్నారు. వివిద కారణాలతో అత్యవసర సమావేశానికి హాజరు కానీ విఆర్ఏలపై రెవెన్యూశాఖ అధికార్లు అనుమానాలు వ్యక్తంచేస్తుట్లు తెలిసింది. 2026 జవవరి నెల జీతం నేటికి రాలేదని. సంభంధిత డిప్యూటీ తహశీల్దార్, జూనియర్‌అసిస్టెంట్‌లు, విఆర్ఓలు, విఆర్ఏలు అడిగితే టెక్నీకల్ సమస్య ఉందని చెప్పుతున్నారు. విధులు సక్రమంగా నిర్వహించిన విఆర్ఏలపై వేధింపులు, వివక్షతల గురిచేయడం తప్పించు కోలేకపోతున్నారని తెలిసింది. ప్రతి నెల విఆర్ఏలు విఆర్ఓల నుంచి నెల రోజులు విధులు సక్రమంగా నిర్వహించినట్లు ధృవీకరణ పత్రాలు సమర్పిస్తే, ఆ ధృవీకరణ పత్రాలు ఏ అధికారి ధృవీకరించాలని విమర్శలు వెల్లువెత్తున్నాయి. జనవరి, ఫిబ్రవరి రెండు నెలలు ఒక్కసారిగా జీతాలు పెడతారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉందని, వేతనాల కోసం విఆర్ఏలు ఎదరు చూస్తున్నారు. విఆర్ఏలకు ప్రతి నెల జీతాలు పెట్టాలంటే విఆర్ఓలు నుంచి దృవీకరణ పాత్రలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, ఆదేశాలు, జిఓలు జారీచేసి ఉంటే ప్రతి నెల ప్రభుత్వ ఆదేశాలు మేరకు విఆర్ఓల నుంచి ప్రతి నెల సక్రమముగా విధులు నిర్వహించినట్లు దృవీరకరణ పత్రాలు సమర్పిస్తామని లేదంటే విఆర్ ఏల సమస్యను జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రతి సోమవారం జరిగే ప్రజాసమస్యలను విఆర్ ఏలు ప్రజా వేదికలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిసింది. ఐరాల మండల విఆర్ఏలు జీతం కోసం దృవీకరణ పత్రాలు సమర్పించడంపై మేజర్ న్యూస్ మంగళవారం ఫోన్ ద్వారా వివరణ నిమ్మితం ఐరాల తహిశీల్దార్‌కు, డిప్యూటీ తహశీల్దార్‌కు ఫోన్ చేయగా ఫోన్ స్పీకరించలేదు.

ప్రశాంత వాతావరణంలో జిల్లాలో పది పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నా
సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోండి
జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్: మార్చి 16వ తేదీ నుంచి జిల్లాలో నిర్వహించే టెన్త్ పరీక్షలు నందు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. గురువారం సాయంత్రం సమయంలో కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మార్చి నెల 16వ తేదీ నుండి ఏప్రిల్ 1 వరకు ఎస్ఎస్సి పరీక్షల నిర్వహణపై ముందస్తు ఏర్పాట్లు అమలులో భాగంగా సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్, డీఈఓ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలలో ఉంటుందని తెలిపారు. పరీక్ష ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45గంటల వరకు.మొత్తం 129 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు. జిల్లాలో 'ఎ' క్యాటగిరీ పరీక్షా కేంద్రాలు 44.'బి' క్యాటగిరీ- 41,'సి' క్యాటగిరి-43, మార్చి 2026 పది పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న రెగ్యులర్ ప్రైవేటు మొత్తం విద్యార్థులు 24,931 హాజరుకానున్నట్లు తెలిపారు.

ఆచార్య నరసింహకు ఫెలోషిప్ అవార్డు

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: ఎస్వీయూ వైరాలజీ విభాగ ఆచార్యులు డీన్ రీసెర్చ్, డెవలప్‌మెంట్, జి.నరసింహకు న్యూఢిల్లీలోని నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అకాడమీ ప్రతిష్టాత్మక ఫెలోషిప్ అవార్డు-2025ను అందుకున్నారు. పరిశోధనా నైపుణ్యం, ప్రచురణలు, ప్రాజెక్టులు తదితర వాటిని పరిగణనలోకి తీసుకుని ఎన్ఈఎస్ఏ అవార్డు కమిటీ కఠినమైన మూల్యాంకనం తర్వాత ఈ అవార్డును ప్రకటిస్తారు. బయోయాక్టివ్ సమ్మేళనాలపై పరిశోధన, యాంటీ వైరల్, యాంటీమైక్రోబయల్ ఏజెంట్లు, ఆధునిక వైద్యంలో నానోటెక్నాలజీ అనువర్తనాలు తదితర వాటిపై అంతర్జాతీయ జర్నల్స్‌లో విస్తృతమైన ప్రచురణలతో సహా వైరాలజీ రంగంలో ఆచార్య జి.నరసింహ కృషికి గుర్తింపు పొందారు. ఈ మేరకు విసి ఆచార్య టాటా నర్సింగరావు విశ్వవిద్యాలయానికి జాతీయ గుర్తింపు తెచ్చిన ప్రొఫెసర్ జి.నరసింహను అభినందించారు. ఆయన అంకితభావం, నిబద్ధతను ప్రశంసించారు. ఇటువంటి విజయాలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయం పరిశోధనా నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. రెక్టార్ ఆచార్య సిహెచ్. అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.భూపతి నాయుడు శాస్త్రీయ పరిశోధన, విద్యా నాయకత్వం, నాణ్యమైన పరిశోధన, ఆవిష్కరణల ద్వారా విశ్వవిద్యాలయం ఖ్యాతిని పెంచడంలో ఆయన చేసిన కృషి ప్రశంసించి అభినందించారు.

అండర్‌బ్రిడ్జి వద్ద బాబాయ్ మోసం...

పగటి పూటే మొబైల్ చోరీ! - ఫిర్యాదు తీసుకోని పోలీసులు...
బాధితుడికి న్యాయం ఎక్కడ?

పుత్తూరు, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఈ సలాపురం బోన్ సెట్టింగ్ హాస్పటల్ (శల్య వైద్యశాల)కు వెళ్లే అండర్‌బ్రిడ్జి నందు పగటి పూటనే దుండగులు రెచ్చిపోయారు. ఫిబ్రవరి 18 బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట 15 నిమిషాల సమయంలో, రాచపాలెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. అండర్‌బ్రిడ్జి వద్ద పాత చారుల సమీపంలో, వెనుక నుంచి పల్సర్ ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు "బాబాయ్... బాబాయ్... మీ వాహనం నందు బోల్ట్ కింద పడిపోయింది" అంటూ మోసపూరితంగా ఆపారు. వాహనం ఆపి కిందకు వంగి చూసే లోపే, అతని షర్ట్ పైభాగంలోని జేబులో ఉన్న సెల్‌ఫోన్‌ను చాకచక్యంగా దొంగిలించి పరారయ్యారు. మధ్యాహ్న సమయం కావడం, ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో బాధితుడు ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. తన గ్రామానికి వెళ్లి గ్రామస్తులకు విషయం తెలియజేసిన అనంతరం బాధితుడు పుత్తూరు పోలీస్ స్టేషన్కు చేరుకొని ఫిర్యాదు చేయగా, అక్కడ ఫిర్యాదు స్వీకరించకుండా సంబంధిత యాప్ వివరాలు చెప్పి పంపించేశారని బాధితుడు వాపోయాడు. కనీసం అక్కడ ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించాలని పలుమార్లు విన్నవించినా పట్టించుకునే నాధుడు లేకపోయాడని ఆవేదన వ్యక్తం చేశాడు. పుత్తూరు పట్టణంలో ప్రతి రెండు నుంచి మూడు నెలలకొకసారి ఇలాంటి మొబైల్ చోరీలు జరుగుతూనే ఉన్నాయని, ప్రజలు లబోదిబోమంటున్నా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి, సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా దుండగులను గుర్తించి పట్టుకోవాలని, బాధితుడికి న్యాయం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పగటి పూటే ఇలాంటి చోరీలు జరుగుతున్నా చర్యలు లేకపోతే ప్రజల భద్రత ఎలా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

కంటే ఇలాంటి కూతురునే కనాలి

ఇండియా స్కిల్స్ పోటీల్లో సూళ్లూరుపేట విద్యార్థినికి కాంస్య పతకం

సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని బాపూజీ కాలనీకి చెందిన వల్లూరు శ్యామ్ సుందరం. పెద్ద కుమార్తె హనీ గ్రేస్, సూళ్లూరుపేటలోని శ్రీ వియస్‌యస్‌సి 'డిగ్రీ కళాశాలలో డిగ్రీ చేస్తూ ' 2025-2026లో జరిగిన ఇండియా స్కిల్స్ పోటీల్లో కాంస్య పతకం, రూ.25వేలు నగదును సాధించింది. దీంతో జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, అటు కాలేజికి, పట్టణానికి పేరు ప్రతిష్టలను తీసుకు రావడంతో కంటే ఇలాంటి కూతుర్నె కనాలి అంటూ బాపూజి కాలని వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు టెర్రర్

వరదయ్యపాలెం చుట్టూ అద్వానంగా ఉన్న రహదారులు
గుంటలు కనబడక ప్రమాదాలు జరిగే అవకాశం

వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో నలుమూల రహదారులు అభివృద్ధి చేయాలని ప్రజాసంఘాలు కోరుతున్నారు. వరదయ్యపాలెం నుండి రాచకండ్రిగ, బతలావరం, తడ వెళ్లే రహదారులు దెబ్బతిన్నాయి. ప్రయాణికులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని పలువురు వాపోయారు కొత్త రహదారులు నిర్మాణం చేపట్టకపోయినా కనీసం గుంటలు అయినా పూర్తిస్థాయిలో పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు. రహదారులు పెద్దగుంటలు వలన రాత్రిపూట ఎక్కువ ప్రమాదానికి గురవుతామని భయానికి గురి అవుతున్నట్లు ప్రయాణం కన్నా ప్రమాదం ఎక్కువ అని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వరదయ్యపాలెం నుండి కడూరు క్రాస్ రోడ్ వరకు ఏర్పడటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతేగాక వర్షాలు పడినప్పుడు గుంటలు నీరుచేరి గుంటలోతు కనబడకపోవడంతో దివ్య చక్రవాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. అలానే కల్కి భగవాన్ టెంపుల్ నుండి తడ వరకు ఇదేపరిస్థితి అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు యుద్ధ ప్రాతిపదకన గుంటలు అయినా పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

పేట ' ఇంచార్జ్ ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన దేవేందర్ రెడ్డి

సూళ్లూరుపేట, మేజర్ న్యూస్: సూళ్లూరు పేట రెవిన్యూ డివిజన్ అధికారిగా ఉన్న ఈత ముక్కల కిరణ్మయిని కోర్టు ఆదేశాల మేరకు మరొక డిపార్ట్మెంట్ కి అటాచ్ చేసిన సంగతి తెలిసిందే. ఆ స్థానంలో తిరుపతి కలెక్టరేట్ లో ప్రత్యేక ఉప కవిక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వి. దేవేంద్ర ర్ రెడ్డిని సూళ్లూరుపేట ఇంచార్జీ ఆర్డీఓ గా పూర్తి అదనపు బాధ్యతలతో నియమిస్తూ ప్రభుత్వం బుదవారం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం ఆయన సూళ్లూరుపేట ఆర్డిఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు పరిపాలనను మరింత పారదర్శింక గా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు కట్టుబడి విధులను నిర్వహిస్తానని తెలిపారు.

రాష్ట్ర కిషన్ మోర్చా ఇన్చార్జికి అభినందనలు

వెదురుకుప్పం, మేజర్న్యూస్: రాష్ట్ర కిషన్ మోర్చా ఇన్చార్జిగా నియమితులైన కోలా ఆనంద్ ను జిల్లా కిషన్ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్ కలిసి అభినందించారు. రాష్ట్ర కిషన్ మోర్చా ఇన్చార్జి అధ్యక్షుడుగా నియమితులైన ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. నియోజకవర్గంలో బీజేపీ పార్టీ స్థితిగతులను ఆయనకు వివరించినట్లు శేషాద్రి కుమార్ తెలిపారు.

రూరల్ ఎంపీడీఓగా మస్తాన్ వల్లి బాధ్యతలు

తిరుపతి రూరల్, **మేజర్న్యూస్:** తిరుపతి రూరల్ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన మస్తాన్ వల్లికి అభినందనలు తెలియజేసిన డిప్యూటీ ఎంపీడీవో దయాసాగర్.

ఇయర్లీ ప్యాటర్న్ సప్లిమెంటరీకి 90 శాతం హాజరు

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : ఎస్వీయూ పరిధిలో ఇయర్లీ ప్యాటర్న్ సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఇందుకోసం వర్సిటీలోని ఆర్ట్స్, సైన్స్ కళాశాలల్లో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుం చి 5గంటల వరకు రెండు సెషన్లలో యూజీ ఫస్ట్ ఇయర్, థర్డ్ ఇయర్ ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించారు. 90 శాతం మంది హాజరయ్యారని, శుక్రవారం సెకండియర్ పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులు నిర్ణీత సమయానికి కంటే అర్ధగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాజామాణిక్యం, ఎగ్జామినేషన్ డీన్ సురేంద్రబాబు తెలియజేశారు.

వాకాడులో విద్యుత్ అదాలత్

వాకాడు, మేజర్న్యూస్ : వాకాడు లోని గురువారం 33/11 కేవీ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ అదాలత్ కార్యక్రమం జరిగింది. మండలంలోని విద్యుత్ ఆదాలత్ లో మూడు అర్జీలు వచ్చాయని ఏ ఈ విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని కల్లూరు కొత్తపాలెం గ్రామంలోని ఆర్డిఎస్ఎస్ ద్వారా త్రీఫేస్ ఇవ్వాల్సిన స్తంభాలకు సింగల్ ఫేస్ ఇస్తున్నారని, బుర్ల వారి పాలెం లో ఇంటి స్లాబ్ ఆదికల్లోడుతో వస్తుందని, బాలిరెడ్డి పాలెం ట్రాన్స్ఫారం లో వోల్టేజ్ వస్తుందని అర్జీలు వచ్చాయని అన్నారు, పై విషయంలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులు విజయలక్ష్మి కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి శ్రీనివాసుల ఆంజనేయమూర్తి, ఆర్థిక సభ్యు లు మధు కుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాస్ బాబు, డి ఈ వి నరేంద్ర రెడ్డి, ఏఈలు విజ యలక్ష్మి, శశికళ, ట్రాన్స్కో సిబ్బంది తదితరులు ఉన్నారు. విద్యుత్ ఆదాలత్ లో మండలం లోని విద్యుత్ వినియోగదారులు, ఆక్వాదారులు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు కు అవగాహన కల్పించకపోవడంతో విద్యుత్ అదాలత్ విఫలమైనట్టు తెలిసింది.

క్యాన్సర్ మహమ్మారిపై ఉధృతమైన అవగాహన కల్పిస్తున్న రాస్

పుత్తూరు, మేజర్న్యూస్: రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. వెంకట రత్నం ఆదేశానుసారం, పొదుపు సంఘాల సంచాలకులు వి. నాగరాజు సూచన- సలహాల మేరకు బుధవారం దిగువ గూలూరు గ్రామం నందు రాస్ మహిళా సంఘ సభ్యులకు రాస్, టాటా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహించడం, ఈ శిబిరానికి విశేషమైన స్పందన లభించింది. ఈ శిబిరాన్ని ఉద్దేశించి పొదుపు సంఘాల సంచాలకులు వి. నాగరాజు తెలియజేస్తూ క్యాన్సర్ చాలా ఉధృతంగా ఉండడం చేత అన్ని గ్రామాలలోనూ విరివిగా క్యాన్సర్ శిబిరాలను నిర్వహిస్తున్నామని, మనిషి జీవితం నేడు పని - వత్తిడి భారంతో యాంత్రికంగా మారడం చేత తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యంగా చూడడం, వ్యాధి ముదిరితే తప్ప చూపించుకోలేని పరిస్థితిలో ఉండడం చాలా బాధాకరమని, ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు ఆనందంగా అభివృద్ధి చెందుతాయని, అందువల్ల ఆడ -మగ తేడా లేకుండా రాస్, టాటా ట్రస్ట్ ద్వారా మీకు కల్పించే సదుపాయాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారందరికీ రక్త పోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లకు సంబంధించిన అన్ని పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ డాక్టర్ వెంకయ్య బాబు బృందం, హేమంత్ కుమార్, రెడ్డి కుమారి, మెహతాజ్, మహేంద్ర, రాస్ సిబ్బంది వేదాచలం, మీనా, స్వాతి, శరవణన్, ఆశా వర్కర్స్, సంఘ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్ 33వ వార్షికోత్సవంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ : తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) 33వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక మహతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో స్విమ్స్ సంస్థ గత మూడు దశాబ్దాలుగా అందిస్తున్న సేవలను కొనియాడారు. స్విమ్స్ కేవలం ఒక ఆసుపత్రి మాత్రమే కాదు, వేలాది మంది పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న ఆశాజ్యోతి అని అన్నారు. రాయలసీమ ప్రాంతంలోనే కాకుండా, పొరుగు రాష్ట్రాల ప్రజలకు కూడా స్విమ్స్ ఒక నమ్మకమైన వైద్య దేవాలయంగా మారిందని ఆయన పేర్కొన్నారు. సీనియర్ వైద్యుల సలహా మేరకు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యం కోసం వచ్చిన వారికి అత్యుత్తమ వైద్య సేవలను అందించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయన సూచించారు.

అదేవిధంగా డాలర్స్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పేదలకు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి డాలర్స్ దివాకర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని స్విమ్స్ సిబ్బంది,అధికారులు దుస్సలావతో సత్కరించి, స్వామివారి ప్రతిమని బహుకరించారు.ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం జేఈఓ, బోర్డు సభ్యులు,స్విమ్స్ డైరెక్టర్, డీన్, ఇతర ఉన్నతాధికారులు వైద్యులు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమణల్లో ఉన్న పాతేటి పాలెం చెరువుకు విముక్తి

వాకాడు మేజర్ న్యూస్: తిరుపతి జిల్లా వాకాడు మండలంలో సుమారు 20 ఏళ్లుగా కొనసాగుతున్న భూ ఆక్రమణల పర్వానికి తెరపడబోతోంది. ఒక ప్రైవేటు కంపెనీ చెరలో ఉన్న పాతేటి పాలెం చెరువును విడిపించేందుకు ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కొందరు అధికారులు ప్రైవేటు శక్తులకు తొత్తులుగా మారి ఇన్నాళ్లు కాలయాపన చేసినా, మీడియా కథనాలు, సీఎంఓ కార్యాలయం జోక్యంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపో యింది. చెరువుల ఆక్రమణను సహించేది లేదని స్పష్టం చేసిన ప్రభుత్వం, వెంటనే సర్వే బృందాన్ని రంగంలోకి దిం చింది. ప్రస్తుతం రైతుల సమక్షంలో పాతేటి పాలెం చెరువు భూములను సర్వే చేస్తుండ టంతో స్థానిక రైతాంగంలో పండగ వాతా వరణం నెలకొంది. ఈ సందర్భంగా బిజెపి ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు మాట్లాడుతూ, దశాబ్దాల కాలంగా సాగుతున్న ఈ అన్యాయంపై తమ పోరాటం ఫలించిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ చొరవతో రైతులకు న్యాయం జరుగు తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. అటు మండలం సర్వేయర్ గోపిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రెవెన్యూ క్లినిక్' ద్వారా అందిన ఫిర్యాదుల మేరకు ఈ సర్వే చేపట్టినట్లు తెలిపారు. కేవలం పాతేటి పాలెమే కాకుండా, త్వరలోనే అందలమాల చెరువు ఆక్రమణలను కూడా గుర్తించి సర్వే పూర్తి చేస్తామని ఆయన ప్రకటించారు. అయితే, బాధిత రైతులు మాత్రం ఇంకా ఆవేదన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. గతంలో తమ భూములను తీసుకున్న సదరు ప్రైవేటు కంపెనీ, ప్రత్యామ్నాయంగా ఇచ్చిన భూములను కూడా తమ పేరు మీద మార్చుకోనివ్వకుండా మోసం చేస్తోందని ఆరోపిస్తున్నారు. తమ భూములు తమకు దక్కేలా అధికారులు తక్షణమే 'గ్రామ సభ' నిర్వహించి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. ఇన్నాళ్లు కంపెనీ ఆగడాలకు అండగా నిలిచిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, తమ భూమి తమకు దక్కే వరకు పోరాటం ఆపమని రైతులు స్పష్టం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబక కోటేశ్వరరావు, కళావల్లి ప్రసాద్, మండల సర్వేయర్ గోపిరెడ్డి, వీఆర్వో శ్రీనివాసులు, విలేజ్ సర్వేయర్ పవన్, రైతులు పాల్గొన్నారు.

పట్టపగలే రైతు పొలాలలో చోరీ

- 15 వేల రూపాయల కాపర్ వైరు

పెనుమూరు, మేజర్ న్యూస్: పట్టపగలే మిట్ట మధ్యాహ్నం దుండగులు చోరీకి పాల్పడిన సంఘటన పెనుమూరు మండలం చార్వాగాని పల్లి , గుంటుపల్లి పంచాయతీ పరిధిలో బుధవారం చోటు చేసుకోగా, గురువారం వెలుగులోకి వచ్చింది బాధితుల తెలిపిన వివరాల మేరకు మండలం పరిధిలోని చార్వాగానిపల్లి, గుంటుపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో లోని రైతు పొలాలలో పంట సాగు కోసం ఏర్పాటుచేసిన బోరు మోటారు, స్టాటర్ కు ఉన్న కాపర్ వైర్లను గుర్తు తెలియని దుండగులు పట్టపగలే మిట్ట మధ్యాహ్నం చోరీకి చేశారని కనికాపురానికి చెందిన ఎం గోవిందరెడ్డి, 2.5 ఎస్ క్యూ, త్రీ రైర్ కేబుల్ 18o18 మీటర్స్ కేబుల్ బోరు మోటారు వి, ఎం. వెంకటేష్ రెడ్డి, 2.5 ఎస్ క్యూ, త్రీ రైర్ కేబుల్ 10o10మీటర్స్ డబుల్ కేబుల్ బోరు మోటారు వి , సి. ఎస్,అగ్రహారానికి గ్రామానికి చెందిన ఎల్. భూపాల్ రెడ్డి బావి లో మోటార్ కి స్టాటర్ నుండి 2.5 ఎస్ క్యూ, త్రీ రైర్ 10 మీటర్స్ కేబుల్ మోటార్ వరకు ఉన్న కాపర్ వైర్లను పట్టపగలు మిట్ట మధ్యాహ్నం చోరీకి గురైందని బాధిత రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఉదయం నుండి పంట పొలాల వ్యవసాయ పంట పొలాల వ్యవసాయ పనులు చేసుకుంటూ మధ్యాహ్నం భోజనం విరామంలోనే ఇలా తమ పంట పొలాల్లో ఉన్న వైర్లు చోరీకి గురైందని, ముగ్గురు రైతులకు సంబంధించి సుమారు 66 మీటర్ల కాపర్ వైరు, ఇది సుమారు 15వేల రూపాయలు విలువ కలిగిందని రైతులు వాపోతున్నారు. పంట సాగు కోసం అప్పులు చేసి మరీ బోరు మోటార్లను ఏర్పాటు చేసుకున్నామని అయితే ఇలా మోటార్ వైర్లను చోరీ చేయడంతో ఏమీ చేయని స్థితిలో ఉన్నామని రైతులు ఆందోళన గురవుతున్నారు. ఈ విషయమై బాధ్యత రైతులైన వారు పెనుమూరు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. పెనుమూరు ఎస్సై శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

సమస్యలపై పోరాడుతున్న సంఘంలో అంగన్వాడీలు చేరిక

గంగాధర నెల్లూరు, మేజర్ న్యూస్: జీడి నెల్లూర్ ప్రాజెక్టులో అంగన్వాడీలు మాతృ సంస్థ సీఐటీయూలో గోవిందమ్మ ఆధ్వర్యంలో గురువారం చేరారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు విజయ లు మాట్లాడుతూ నిరంతరం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్న సంఘం సిఐటియు అన్నారు. సిఐటియు చేస్తున్న కార్యక్రమాలను నిరంతరం చూస్తున్న అంగన్వాడీలు మాతృ సంస్థలో చేరడం అభినందనీయం అన్నారు. జిల్లాలో నూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల ఐక్యంగా సమస్యలపై పోరాటాలు చేస్తున్న సందర్భంలో మేము కూడా ఉంటామని చెప్పడం అభినందనీయం. ప్రాజెక్టు లో వున్న అంగన్వాడీలందరూ ఆలోచించి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రాజెక్టు కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.కన్వీనర్ గా గోవిందమ్మ, సభ్యులుగా భాను హేమ, ప్రవీణ, లలితమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆదాయం గణనీయంగా పెరిగింది : ఎమ్మెల్యే బొజ్జల

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గత వైయస్సార్ పార్టీ పరిపాలనలో హుండీలో పడ్డ డబ్బే స్వామి స్వామి ది అని, బయట ఉన్నదంతా వారిది అన్నట్లు దోసుకు తిన్నారు. గత వైఎస్ఆర్ పార్టీ పాలకులు వలన నెల ఆలయం ఆదాయం కేవలం 80 లక్షలు పరిమితమైంది. ప్రస్తుతం కూటమి పరిపాలనలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో నెల వారి ఆదాయం గణనీయంగా పెరిగింది. మన కూటమి ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లో ఆ బొక్కలన్నీ పూడ్చి నెలకు 3 కోట్ల ఆదాయం పెంచినట్లు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అసెంబ్లీలో ప్రసంగించారు. ప్రసాదాలలో నాణ్యతను పెంచాం. నాడు స్వామి ముందే కుప్పిగంతులు వేసిన అరాచకానికి చెక్ పెట్టి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో లక్షన్నర మంది భక్తులు వచ్చినా, ఎక్కడా చిన్న పొరపాటు కూడా లేకుండా అత్యంత భద్రతతో దర్శనం చేయిస్తున్నాం అని తెలిపారు.

28న జీ తెలుగులో మన శంకర వరప్రసాద్ ప్రీమియర్ షో

తిరుపతి, మేజర్న్యూస్ : ఈనెల 28న జీ తెలుగు టెలివిజన్ లో మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వెంకటేష్ నటించిన మన శంకర వరప్రసాద్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ షోను ప్రదర్శించనున్నట్లు జీ తెలుగు కంపెనీ ప్రతినిధి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన శంకర్ వరప్రసాద్ మళ్లీ ప్రేక్షకుల ముందుకు వచ్చి ప్రేక్షకులను మంత్రం ముగ్ధులను చేసుంది. హిట్ మేకర్ దర్శకుడు అనిల్ రావిపూడి నేతృత్వంలో ఈ ఆక్షన్ కామెడీ ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ భారీ వసూళ్లు సాధించిందని పేర్కొన్నారు. ప్రేక్షకులు అభిమానుల నుండి ప్రశంసలు భారీగా మెగాస్టార్ చిరంజీవి అందుకున్నారని, ఈ సినిమా శనివారం సాయంత్రం ఐదున్నర గంటలకు మీ జీ తెలుగులో ప్రేక్షకులు తప్పక వీక్షించాలని ఈ ఏడాది సంక్రాంతికి బ్లాక్ బస్టర్ గా నిలచిందని ప్రసాద్ తెలిపారు.

దద్దనాల బండపై కల్లం ధ్వంసంపైనే మా ఫిర్యాదు

– గుణసుందరి తహసిల్దార్ చేసిన ఫిర్యాదుకు మాకు సంబంధం లేదు

– ఉప్పుల వంక గ్రామస్తులు చిన్నమ్మ రెడ్డి, వెంకట రెడ్డ , ఇరగమ రెడ్డి

రామచంద్రాపురం, మేజర్న్యూస్: అనుప్పల్లి పంచా యతీ ఉప్పుల వంక సమీపంలోని దత్తనాలబండ పై ప్రభుత్వం వాటర్షెడ్ పథకంలో నిర్మించిన కల్లం ధ్వంసం చేసిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహారెడ్డి పైనే గుజాతి చేసామన్నారు వ్యక్తిగత కంచలతోతాసిల్దారు మధుసూదన్ రావుకు చేసిన ఫిర్యాదుకు మాకు ఎటువంటి సంబంధం లేదని చిన్నమరెడ్డి అన్నారు గురువారం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ అన్వర్ భాషకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ చేసిన నరసింహ రెడ్డి పై ఫిర్యాదు చేయాలని గ్రామంలో మాకు చెప్పి తన బొలెరో వాహనంలో తీసుకువచ్చిందని అన్నారు ఆమె మాటలు నమ్మి మోసపోయి అర్జీలో సంతకం చేసామని ఆవేదన వ్యక్తం చేశారు గుణసుందరి తాసిల్దార్ కి ఇచ్చిన ఫిర్యాదుకు మాకు ఎటువంటి సంబంధం లేదని కుండలు బద్దలు కొట్టారు కళ్ళం ను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు బి, బాలచంద్రా రెడ్డి, వై నారాయణరెడ్డి, కె మంగా రెడ్డి, కె, రాజారెడ్డి, వై, వెంకట రెడ్డి, కృష్ణారెడ్డి, వై, బాలచంద్రారెడ్డి, అంకిరెడ్డి, జయంత్ రెడ్డి, జేజిరెడ్డి, ఇరగమ రెడ్డి పాల్గొన్నారు.

బాల్య వివాహ రహిత సమాజమే లక్ష్యం

చంద్రగిరి, మేజర్న్యూస్: బాల్య వివాహాలను నిర్మూలించడమే లక్ష్యమని బాల్య వివాహ రహిత సమాజ లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బొల్లినేని కుసుమ అన్నారు. 'బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్' సాధనలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా చంద్రగిరిలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.కుసుమతో పాటు డాక్టర్ రాసినేని శిరీష , కలిసి సి.డి.పి.ఓ, పి.ఆర్. ప్రదీప హాజరయ్యారు. అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం ఎం.ఎల్.హెచ్.పి లకు బాల్య వివాహాల నిర్మూలనపై దిశానిర్దేశం చేశారు. నవంబర్ 27 నుండి మార్చి 8, 2026 వరకు సాగే ఈ ప్రచారంలో భాగంగా, బాల్య వివాహాలను ఎలా అడ్డుకోవాలి, క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన ఎలా కల్పించాలి మరియు ఈ ప్రక్రియలో ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖల పాత్ర ఎంత కీలకమో వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ ప్రజలను చైతన్యపరచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ధన, వాసుదేవ రెడ్డి, శివరాజు, స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయలు జయంతి, వర్ధంతిని ప్రభుత్వం నిర్వహించాలి

రేణిగుంట, మేజర్న్యూస్: శ్రీ కృష్ణదేవరాయలు జయంతి వర్ధంతిలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రేణిగుంట బలిజ సంఘాల నాయకులు రేణిగుంట మండల డిప్యూటీ తాసిల్దార్ శ్యామ్వి నతి పత్రం అందించారు.శ్రీకృష్ణదేవ రాయలని గౌరవించే విధముగా జయంతి వర్ధంతిలను అధికారికంగా నిర్వహించేందుకు ప్రత్యేకజీవోను ఇచ్చి బలిజ–కాపు కులాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు దేవూరి బాస్కర్ రామతో బాగ్యలు క్రి, ఈశ్వర్ రామన్, రంగ స్వామి రాయల్, పార్థసారథి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమి సభ్యత్వం తీసుకోండి నాయకులు అవ్వండి : జిల్లా ఉపాధ్యక్షుడు

గూడూరు, మేజర్న్యూస్: జెన్ – జీ తరాన్ని పార్టీకి దగ్గర చేయాలని జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖరరావు పేర్కొన్నారు. పార్టీ సిద్దాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులైన ప్రతీ ఒక్కరికీ ఉద్యమి సభ్యత్వాన్ని అందించాలన్నారు. జనసేన పార్టీ చేపట్టిన మెంబర్ షిప్ టూ లీడర్ షిప్ ఉద్యమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ పార్టీని బలోపేతం చేసేందుకు త్రిశూల వ్యూహాన్ని రచించారని, అందులో భాగంగా ప్రతి సభ్యుడ్ని నాయకునిగా తీర్చిదిద్ది పార్టీకి పటిష్టమైన నాయకత్వాన్ని అందించాలని సంకల్పించారన్నారు. ఉద్యమి, సాధక్, ప్రధాతల ద్వారా పార్టీకి అదనపు బలాన్ని సమకూర్చేందుకు పవన్ కళ్యాణ్ అడుగులు ముందుకు వేస్తున్నారని ఉద్యమం సాగించే వారే ఉద్యమి, అటువంటి ఉద్యమాల నుండే నాయకుల ఆవిర్భావం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అధికారంలో ఉండి కూడా తన సొమ్ము కోట్లాది రూపాయలను ప్రజా సంక్షేమం కోసం వినియోగించే గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, అటువంటి నాయకుని, నాయకత్వంలో పనిచేయడం ఓ వరమని అన్నారు. మెంబర్ షిప్ డ్రైవ్ జరిగే రెండు వారాలు కీలకమైనవన్నారు. పిఓసి మోహన్ మాట్లాడుతూ జెన్ – జీ తరం అందరూ జనసేనలో ఉద్యమిలుగా ఉద్యమించే విధంగా, వారికి సభ్యత్వాలను కల్పించాలన్నారు. గూడూరు నియోజకవర్గం నుంచి గౌరవ ప్రదమైన సభ్యత్వాల సంఖ్యను నమోదు చేసే విధంగా సమిష్టి కృషి చేయాలని కోరారు. జనసేన పార్టీ సిద్దాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులైన ప్రతీ ఒక్కరికీ ఉద్యమిగా సభ్యత్వాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు యనమల విజయ్, నాగార్జున, వంశీ కృష్ణ, నవీన్ రాజు, వసంత్, మనోజ్, భార్గవ్, జస్వంత్, వీతేష్, మణి, వీరమహిళలు తులసి, పెంచలమ్మ పాల్గొన్నారు.

ఇంటి పన్నులు వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

– పంచాయతీ కార్యదర్శి నరేష్

వి.కోట మేజర్న్యూస్ : రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన వీకోట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో మూడు రోజులపాటు ఇంటి పన్నులు వసూలుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి నరేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పంచాయతీ పరిధిలో 2025 26 సంవత్సరం వరకు పంచాయతీ పరిధిలో ఇంటి, నీటి పన్నులు దుకాణదారులు లైసెన్స్ ఫీజులకు సంబంధించి పన్ను బకాయిలను వసూలు చేసేందుకు రాష్ట్ర జిల్లా స్థాయి అధికారుల సూచనలు మేరకు పంచాయతీ సిబ్బంది ఇండ్ల వద్దకే వెళ్లే విధంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇండ్ల వద్దకు పన్ను వసూలుకు వచ్చే గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రజలు పూర్తి పన్నులు చెల్లించి సహకరించాలని ఆయన కోరారు. పన్నులు చెల్లించకుంటే గ్రామపంచాయతీ చట్టప్రకారం తగుచర్యలు తీసుకుంటామని తెలియజేశారు. దీంతోపాటు పంచాయతీని ప్రజల సహకారంతో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంతో చెత్త రహితంగా చేసే ఉద్దేశంతో ముందుకెళ్తున్నామని అన్నారు. దుకాణదారులు తమ దుకాణాలు,టీ అంగళ్ళ వద్ద చెత్త, టీ కప్పులు రోడ్లపై వేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఘనంగా జనసేన 'ఉద్యమి' మెంబర్షిప్

కుప్పం, మేజర్ న్యూస్: జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా, పార్టీ అధిష్టానం పిలుపు మేరకు కుప్పం నియోజకవర్గంలో 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కుప్పం నియోజకవర్గ ఇంచార్జ్, కాణిపాకం డైరెక్టర్ డా.నరేష్ ఆధ్వర్యంలో శ్రీ ప్రసన్న గంగమ్మ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. నరేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని సుమారు 100 మంది సాధకులు సమన్వయంతో పనిచేసి ప్రతి ఇంటికీ జనసేన పార్టీ సిద్ధాంతాలు, అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా సాధారణ కార్యకర్త నుంచి నాయకత్వ స్థాయికి ఎదగడానికి ఇది ఒక మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి ఈ 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలకంగా నిలవనుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు హరీష్, కిషోర్, అమీర్ (రెస్కో డైరెక్టర్), బాలు, పవన్ కుమార్ (ఎఎంసి డైరెక్టర్), పవన్ మహేష్ (గంగమ్మ దేవస్థానం డైరెక్టర్), అంజప్ప (ఫ్యాక్స్), వీర మహిళలు నవనీత, హేమావతి, దివ్యభారతి, కుసుమ, నరసమ్మతో పాటు పార్టీ నాయకులు రఘు, శ్రీకాంత్, భాస్కర్, మంజునాథ్ శెట్టి, సురేష్, హంసగిరి, గణేష్, నవీన్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ఘనంగా ఎస్ఎల్సి కార్యక్రమం

కుప్పం, మేజర్న్యూస్: పట్టణంలోని గుడుపల్లి రోడ్డులో ఉన్న నారాయణ పాఠశాలలో ఎస్ ఎల్ సి స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమంను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. విద్యార్థుల స్వయంగా తమ అభ్యాస పురోగతి, నైపుణ్యాలు, విద్యా ప్రగతిని గురించి అందరి ముందు ప్రదర్శించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే ఈ స్టూడెంట్ లెడ్ కాన్ఫిరెన్స్ ముఖ్య ఉద్దేశమని పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా డీజీఎం కొండలరావు, ఏజీఎం అవధానం రవీంద్ర పని కుమార్, ఆర్ ఐ ప్రసాద్ , ఈ– ఛాన్స్ వైస్ ప్రిన్సిపాల అంజలి, కళాశాల ఏజీఎం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంచినీళ్లు ట్యాంక్ పగిలి వృథాగా తాగునీరు

– ట్యాంకు మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తుల డిమాండ్

బైరెడ్డిపల్లి మేజర్ న్యూస్ : మండలం పాతూరు నత్తం గ్రామపంచాయతీ పరిధిలోని మిట్టకురప్పల్లి గ్రామంలో నీళ్ల ట్యాంకు దెబ్బతిని నీరు వృథా అవుతోంది. ఇటీవల నిర్మించిన ఈ ట్యాంకు గోడలలో పగుళ్ళు ఏర్పడి నీరు కారుచు కూలిపోవడానికి సిద్ధంగా ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినా ప్రయోజనం లేకపోవడంతో నీరు నిరంతరం కారిపోతూ వృథా అవుతోందని తెలిపారు.గ్రామస్తుల ప్రకారం, నిర్మాణంలో నాణ్యత లోపాలే ఈ సమస్యకు ప్రధాన కారణమని ఆరోపిస్తున్నారు. "ఇంత తక్కువ కాలంలోనే ట్యాంకు చీలిపోవడం నాసిరకం పనుల వల్లేనని" వారు విమర్శించారు. వేసవి సమీపిస్తున్న వేళ ఈ విధంగా నీరు వృథా కావడం వల్ల గ్రామంలో తీవ్ర నీటి కొరత తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ట్యాంకు పరిస్థితి ప్రమాదకరంగా మారిందని, ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. కాబట్టి పాత ట్యాంకును పూర్తిగా తొలగించి, కొత్త ట్యాంకును నిర్మించాలనీ లేదా శాశ్వత పరిష్కారం చూపాలనీ సంబంధిత అధికారులను వారు కోరుతున్నారు.గ్రామంలో నీటి సమస్య మరింత తీవ్రం కాకముందే అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇంగ్లీష్ పేపర్ -2 పరీక్షకు 454 గైర్హాజరు

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ పరీక్షలలో భాగంగా గురువారం నిర్వహించిన ఇంగ్లీష్ పేపర్ –2 పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 454 మంది గైర్హాజరైనట్లు ఆర్ఐఓ జి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. జిల్లాలో 84 జనరల్, 14 ఒకేషనల్ కేంద్రాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పరీక్షకు 28,395, ఒకేషనల్ 1075 మొత్తం 29,470 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా జనరల్ 427 మంది, ఒకేషనల్లో 27 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లావ్యాప్తంగా పరీక్షకేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. అలాగే శుక్రవారం ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం బోటనీ పేపర్–1, హిస్టరీ పేపర్–1 పరీక్ష జరుగుతుందని తెలిపారు.

శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ప్రారంభం

తొలిరోజు శ్రీసీతారామలక్ష్మణ, ఆంజనేయులు తెప్పపై విహారం

తిరుమల, మేజర్‌న్యూస్: తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు గురువారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. విద్యుద్దీపాలు, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై శ్రీసీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి దర్శనమిచ్చారు. ముందుగా సాయంత్రం 6గంటలకు శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రుని ఉత్సవమూర్తుల ఊరేగింపు మొదలైంది. ఆలయ నాలుగు మాడ వీధుల గుండా పుష్కరిణి వద్దకు చేరుకుంది. తొలిరోజు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామివారు పుష్కరిణిలో తెప్పపై

మూడు చుట్లు తిరిగి భక్తులను ఆశీర్వదించారు. వేదం, గానం, నాదం మధ్య తెప్పోత్సవం వేడుకగా జరిగింది.

శ్రీవారి తెప్పోత్సవాల చరిత్ర... తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతీ ఏడాది ఘనంగా నిర్వహించే ఐదురోజుల తెప్పోత్సవాలను తెప్పతిరునాళ్లుగా పిలుస్తారు. శ్రీవారు స్వామి పుష్కరిణిలో అలంకరించిన తెప్పలపై విహరిస్తూ భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు. జీవన సాగరంలో మునిగిపోకుండా భక్తులను రక్షించే దైవానుగ్రహానికి ఇది ప్రతీకగా భావిస్తారు. తెప్ప అనగా పడవ,

ఓడ.ఓడలో సుఖాశీనులైన శ్రీవారిని కోనేటిలో విహారం చేయించడాన్నే తెప్పోత్సవం అంటారు. తిరుమలలో తెప్పోత్సవాలు అత్యంత ప్రాచీనకాలం నుండి జరుగుతున్నాయని తెలుస్తోంది. ప్రతి సంవత్సరం ఫాల్గుణ / చైత్ర మాసాల్లో (ఫిబ్రవరి–మార్చి) ఏకాదశి నుంచి పౌర్ణమి వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయి. శ్రీ సాళువ నరసింహ రాయలు క్రీ.శ1468లో పుష్కరిణిమధ్యలో నీరాళి మండపాన్ని నిర్మించి తెప్పోత్సవాలకు అనువుగా తీర్చిదిద్దారు. ఆయన కుమారుడు పెద్దతిరుమలయ్య పుష్కరిణి పునరుద్ధరణ చేపట్టి, స్వామి పుష్కరిణి– వరాహ పుష్కరిణిలను వేరు చేసినట్లు శాసనాల్లో పేర్కొనబడింది. క్రీ.శ.15వ శతాబ్దానికి చెందిన తాళ్లపాక అన్నమయ్య తిరుమల తెప్పోత్సవాలను గొప్పగా కీర్తించారు. మధ్యలో కొంత

కాలం విరామం వచ్చినప్పటికీ, 1921లో తిరిగి ఈ ఉత్సవాలు పునరుద్ధరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్.నాయుడు, ఈఓ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రేపు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తిరుపతి జిల్లాకు రాక

మార్చి 1న దామినేడు వద్ద నూతన జిల్లా కోర్టు భవన నిర్మాణానికి భూమి పూజ చేయనున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

పర్యటన ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్

పటిష్ట భద్రత ఏర్పాట్ల ఉండేలా చూసుకోవాలి

జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి బ్యూరో మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లా దామినేడు వద్ద నూతనంగా నిర్మించనున్న జిల్లా కోర్టు భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొననున్న సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఫిబ్రవరి 28న తిరుపతికి రానున్నారని, పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్ నందు జిల్లా కలెక్టర్ అడిషనల్ జిల్లా జడ్జి గురునాథం, ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్ని, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ భూమి నాథన్, డిఆర్ఓ నరసింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్‌డిఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, డిఎస్పీలతో కలిసి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటన ఏర్పాటులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 01 న దామినేడు దగ్గర నిర్మించనున్న నూతన జిల్లా కోర్టు కాంప్లెక్స్ భూమి పూజ కార్యక్రమంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాల్గొననున్న నేపథ్యంలో తాజ్ హోటల్, కార్యక్రమం జరుగు ప్రాంతాలలో భద్రత, పారిశుద్ధ్యం, వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్, ఇతర సౌకర్యాలను పకడ్బందీ నిర్వహించాలని, పోలీసు, అగ్నిమాపక అధికారులు ఇతర సంబంధిత అధికారుల సమన్వయంతో కట్టుదిట్టమైన బందోబస్తు, కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. అత్యవసర వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. అగ్నిమాపక వాహకం, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. భూమి పూజకు ప్రధాన న్యాయమూర్తితో పాటు ఇతర అత్యున్నత న్యాయ మూర్తులు పాల్గొననున్నారని, నోడల్ అధికారులను నియమించడం జరుగుతుందని, చిన్నపాటి లోపాలకు తావు లేకుండా చూడాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటనలో పటిష్టమైన భద్రతతో పాటు ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటులను చేయాలన్నారు. భద్రతకు సంబంధించిన నోడల్ అధికారులు నియమించడం జరుగుతుందన్నారు. సమీక్ష అనంతరం దామినేడు నందు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జిల్లా కోర్టు సముదాయానికి భూమి పూజ చేయనున్న నేపథ్యంలో ఎస్పీ సుబ్బరాయుడు, సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్. ఈ కార్యక్రమంలో తుడా సెక్రెటరీ, శ్రీకాంత్, ఈ ఈ రవీంద్ర, సంబంధిత జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, తాసిల్దార్‌లు, పాల్గొన్నారు.

విద్యార్థినుల భద్రతపై సమగ్ర అవగాహన కల్పించిన పోలీసులు

తిరుపతి బ్యూరో,మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లా ఎస్పీ యల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది తమ తమ పరిధిలోని పాఠశాలలు కళాశాలలను సందర్శించి విద్యార్థులకు చైతన్య కార్యక్రమాలను మహిళా శక్తి టీమ్ సభ్యులు బాలికల కోసం ప్రత్యేకంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు బాలలపై జరిగే నేరాలు, మత్తు పదార్థాలు గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, ప్రొటెక్షన్ అఫ్ చిల్డ్రన్ ఫ్రాం సెక్సువల్ ఆఫన్సెస్ యాక్ట్ (పోకసో చట్టం) నిబంధనలు, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ అంశాలు, శక్తి యాప్ వినియోగం మరియు దాని ప్రయోజనాలు, అత్యవసర సేవల కోసం డయల్ 112 వినియోగ విధానం, మహిళల రక్షణకు సంబంధించిన వివిధ చట్టాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. విద్యార్థినులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వేధింపులు లేదా అనుమానాస్పద సంఘటనలు ఎదురైనప్పుడు వెంటనే శక్తి యాప్ ద్వారా లేదా 112కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించి, స్వీయ రక్షణ భావనను బలపరచడం, భద్రతా పరిరక్షణపై నమ్మకం పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

టీటీడీ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ ఈఓ

తిరుమల, మేజర్‌న్యూస్: టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడును టీటీడీ ఈఓ ముద్దాడ రవిచంద్ర తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. టీటీడీ ఈఓను, చైర్మన్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

పంచాయతీ వైఎస్సార్ బూత్ లెవల్ ఏజెంట్ నియామకం

తడ, మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన పంచాయతీ బూత్ లెవల్ ఏజెంట్ (బి ఎల్ ఏ) నియామకం గురువారం చేపట్టారు. ఇందులో భాగముగా సూళ్లూరుపేట నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు మరియు నియోజకవర్గం పరిశీలకులు కిలివేటి సంజీవయ్య ఆదేశాలమేరకు తడ మండలం అధ్యక్షులు మరియు తడ సర్పంచ్ కెలవి ఆర్ముగం ఆధ్వర్యంలో మండలం లోని ప్రతి పంచాయతీ అధ్యక్షులను కలసి బూత్ లెవల్ ఏజెంట్ (బి ఎల్ ఏ) వివరాలు సేకరించారు. అధ్యక్షుల తో పాటు మాజీ సర్పంచ్ పూడి మురుగన్ రెడ్డి , తడ మండల వైస్ ఎంపీపీ చిన్నప్పన్ రమేష్ , తడ మండలం ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి , తడ మండలం యూత్ అధ్యక్షులు తిరుమల రెడ్డి పాల్గొన్నారు.

కమ్యూనిస్ట్ నేత నల్ల కన్ను మృతి బాధాకరం

గూడూరు మేజర్ న్యూస్: కమ్యూనిస్ట్ నేత నల్ల కన్ను మృతి బాధాకరం అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్ ప్రభాకర్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నల్ల కన్ను చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ నేత, స్వాతంత్ర పోరాట సమరయోధులు కామ్రేడ్ ఆర్ నల్ల కన్ను బుధవారం చెన్నైలోని రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. ఆయన మృతి యావత్తు కమ్యూనిస్టు పార్టీకి, తమిళనాడు రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు. మార్క్స్ , లెనిన్ స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీలో తనను విలీనం చేసుకుని వర్గ, కుల వివక్షకు వ్యతిరేకంగానూ, ప్రజా సమస్యల మీద అలుపెరుగని పోరాటం చేసిన ఎర్రజెండా ముద్దుబిడ్డ అని ఆయన సేవను కొనియాడారు. తమిళనాడు రాష్ట్ర ప్రజల గుండెల్లో గాంధీగా పేరుపొందిన నల్ల కన్ను లేరన్న నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజవర్గ కార్యదర్శి జి శశి కుమార్, చిల్లకూరు సీపీఐ మండల కార్యదర్శి రమేష్ , ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ , ఇన్సాఫ్ నాయకులు జమాలుల్లా, మంద రాఘవయ్య, చాన్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి కుటుంబ సాధికారిక సారథులే కీలకం
కుప్పం మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్

కుప్పం, మేజర్ న్యూస్: టీడీపీకి కుటుంబ సాధికారిక సారథులే కీలకమని కుప్పం మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ తెలిపారు.కుప్పం మండలం పరిధిలోని ఉర్లఓబనపల్లి, గోనుగురు పంచాయితీలో రాజగోపాల్ ఆధ్వర్యంలో కుటుంబ సాధికార సారథుల సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుప్పం మండల నాయకులు,అనుబంధ కమిటీ సభ్యులు,క్లస్టర్, యూనిట్ , గ్రామపార్టీ అధ్యక్షుడు,బూత్ కన్వీనర్ , కేఎస్ ఎస్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో కుటుంబ సాధికారత, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల పై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మహిళా సాధికారత మరియు గ్రామ స్థాయి అభివృద్ధికి కే ఎస్ ఎస్ సభ్యులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సింగల్ విండో చైర్మన్ కృష్ణమూర్తి , ఎక్కడ నెంబర్ రామచంద్రన్ , మాజీ ఎంపీటీసీ వెంకటేశు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కొండను తవ్వి ఎలుకను పట్టారు..! రూ. 23 వేలు రికవరీ

పారదర్శకతకే ప్రజా వేదిక
: పిడి శ్రీనివాస ప్రసాద్
సామాజిక తనిఖీ..అంతా ఓకే..!

చిట్టమూరు మేజర్న్యూస్: గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పారదర్శకంగా నిబంధనలు ప్రకారం అమలు చేసేందుకే ఏటా సామాజిక తనిఖీ నిర్వహించి ప్రజా వేదికలో సమీక్షిస్తున్నట్లు డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్ తెలిపారు.చిట్టమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం నిర్వహించిన 18వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 12 కోట్లతో ఉపాధి హామీ పనులు చేపట్టుగా వాటిలో కూలీలకు 8.47కోట్లు, సిసిరోడ్లకు 3.54కోట్లు వెచ్చించడం జరిగిందన్నారు.గ్రామాల్లో పేదలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాన్ని ఏడాదిలో ఖచ్చితంగా 100 రోజులు పని దినాలు అమలయ్యేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు.వర్షాలకు ముందే ప్రణాళిక బద్ధంగా 70 శాతం పని దినాలు కల్పించి ఏప్రిల్ లోపు మిగిలిన పనులను పూర్తి చేయాలన్నారు. చేపట్టిన పనులను ప్రత్యేక బృందాలు గ్రామాల్లో తనిఖీ చేసి వివరించగా మండలంలోని ఆయా గ్రామాల్లో చోటు చేసుకున్న అవకతవకల్లో 23 వేల రూపాయల రికవరీకి ఆదేశించారు. అంతకు ముందు కొత్తగుంటలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిప్పల

వెంకటయ్య,సర్పంచులు,ఏపీడి జి వరప్రసాద్,ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు,ఎస్ఆర్పి లోకేష్,డిఆర్పిలు అంకయ్య, నాగరాజు,కిష్టయ్య,ఏపీవో షీలా,ఎఫ్ఏలు,తదితరులు పాల్గొన్నారు.

అయినా..అంతా ఓకే..!: ఉపాధి హామీ పథకం పనుల అమలులో వాస్తవాలను వెలుగులోకి తెచ్చేందుకు గురువారం నిర్వహించిన సామాజిక తనిఖీ అంతా ఓకే.. అనేలా అధికారుల తీరు, కేవలం 23 వేలు మాత్రమే రికవరీకి ఆదేశించడం కొండను తవ్వి ఎలుకను పట్టిన చందాగా ఉందన్న విమర్శలు వెల్లువెత్తాయి.2024-25 ఆర్థిక సంవత్సరం మండలంలో జరిగిన పనుల పరిశీలనకు సంబంధించిన సామాజిక తనిఖీలపై నీలినీడలు కమ్ముకున్నాయి.23 పంచాయతీల పరిధిలో ఉపాధి హామీ పథకం కింద సుమారు 12 కోట్ల మేర చెల్లింపులు జరిగినట్లు రికార్డులు దాఖలయ్యాయి. తనిఖీలో కొన్నిచోట్ల పనులు చేయనట్లు,ఆయా పనులకు దొంగ మస్టర్లు తయారు చేసి,కొన్ని చోట్ల తనిఖీలు చేయడానికి వచ్చిన సిబ్బంది,ఆ పనులు జరిగిన సమయంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన సిబ్బందితో లాలూచీ పడి తప్పుడు నివేదికలను సమర్పించినట్లు విమర్శలు వెల్లువెత్తాయి.ఉపాధి హామీ పనులు,సామాజిక తనిఖీల్లో కొందరు నిబద్ధతతో పనిచేసినా మరికొందరు పనుల విచారణకు వచ్చిన వారితో తెరవెనుక ఒప్పందాలతో నామ మాత్రంగా విచారణ చేశారన్న ప్రచారం జోరుగా సాగింది. సామాజిక తనిఖీ చేస్తున్నట్లు లబ్ధిదారులకు కూడా తెలియకపోవడం సర్వే తీరుకు నిదర్శనమన్న కొందరు ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం కాకుండా నిజాలను నిగ్గు తేల్చడానికి ఏటా నిర్వహిస్తున్న సామాజిక తనిఖీ ప్రజా వేదిక ఫలితాలివ్వడం లేదన్న విమర్శలూ జోరందుకున్నాయి.ఆయా గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా జరిగాయన ఉపాధి పనులు,పలు అక్రమాలపై త్వరలో ఆధారాలతో బయటపెడతామని కొందరు ఆరోపించారు.

విద్యార్థులు జీవన నైపుణ్యం పెంచుకోవాలి - ప్రగతి సంస్థ

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి మండలం పాపనపల్లి గ్రామంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లైఫ్ స్కిల్స్ మాడ్యూల్స్ జీవన నైపుణ్యాలపై బాలలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నారాయణ మాట్లాడుతూ బాల్య దశలో జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని స్వీయ గుర్తింపు సమూహ గుర్తింపు విభిన్న రకాల ఆలోచనలలోని తేడాలు ఇతరుల కంటే భిన్నంగా ఆలోచించడం కాలానుగుణంగా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడం జీవితంలో ఎదురయ్యే బాల్య దశ నుండి ఎలాంటి ఒడిదుడుకులు ఎదుర్కొని నైపుణ్యాలు పెంపొందించుకుని ఇతరుల కంటే భిన్నంగా అభివృద్ధి సాధించాలని బాలలకు తెలిపారు. స్వీయ గుర్తింపులో వ్యక్తుల వయస్సు లింగం విద్యా సామర్థ్యం వైకల్యం ప్రతిభ పిల్లల అభివృద్ధి వివిధ దశల్లో జరుగుతుందని మరియు వారి పరిసరాల ప్రభావంతో పిల్లలకు స్వతంత్రంగా తమ పనులను పూర్తి చేసే అవకాశం కల్పించాలని అప్పుడు తమదైన శైలిలో భిన్నంగా ఆలోచించి అసాధారణంగా తమ శక్తి సామర్థ్యాలు వివిధ రంగాల్లో ప్రదర్శిస్తారని తెలిపారు. రేణిగుంట పాప నాయుడుపేట ఏర్పేడు మండలాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు శ్రీకాళహస్తి మండల కన్వీనర్ చంద్రశేఖర్. ఏర్పేడు మండల కన్వీనర్ శిరీష. రేణిగుంట మండల కన్వీనర్ జయలక్ష్మి. ప్రగతి సిబ్బంది రామచంద్ర. మురగయ్య. వెంకటేశు. సురేష. సుభాష్. చంద్రబోస్. విద్యార్థులు పాల్గొని వివిధ రకాల ప్రదర్శనలు నిర్వహించారు.

శ్రీకాళహస్తి పట్టణం వీధి వ్యాపారస్తులకు సౌకర్యాలు కల్పించాలి - ఏఐటీయూసీ

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం మున్సిపల్ కురకాయలు మార్కెట్ సైడ్ కాలవ పక్కన గత 35 సంవత్సరాలుగా బంకులు పెట్టుకుని కూరగాయలు, కిల్లి బంకులు, టేప్ రికార్డు రిపేర్లు, పండ్లు వ్యాపారం చేసుకుంటూ జీవనాధారం గడుపుతున్నటువంటి నిరుపేదలు 27 కుటుంబాలు వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు బంకుల దగ్గరకు వచ్చి నోటీసులు ఇచ్చి కోర్టు మీకు అనుకూలమైన దగ్గర సౌకర్యాలు కల్పించి ఇక్కడ నుంచి ఖాళీ చేయమని ఆర్డర్స్ వచ్చి ఉన్నాయి అని నోటీసులు ఇవ్వడం జరిగింది. ఏఐటీయూసీ ద్వారా ఎమ్మెల్యేని కలవడం జరిగింది. శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ ఎదురుగా స్థలాలు ఇవ్వడం జరిగింది. కానీ 14 నెలలు కావస్తున్న ఇప్పటికీ ఎలాంటి సదుపాయాలు అక్కడ కల్పించలేదు. గత మూడు నెలల నుండి రెండు బంకులు ఒక ఫ్రిడ్జ్ దొంగతనం జరిగింది. మూడు బంకుల్ని పై టాప్ లేకుండా కొట్టేయడం జరిగింది. శనివారం రోజు ఒక బొంకుని తగలబెట్టడం జరిగింది. ఇవన్నీ చూస్తుంటే అక్కడ వీళ్ళు ఉండడం ఇష్టం లేదని తెలుస్తోంది. కమిషనర్ వెంటనే ఈ సమస్యలపై స్పందించి బంకుల వ్యాపారస్తులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ సెక్రటరీ జనమాల గురవయ్య. సిపిఐ పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి. ఏఐటీయూసీ ఆఫీస్ బేరర్ కత్తి రవి. మురళి. జనార్ధన్. సాయి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ వ్యవస్థ, మహిళా విద్య, సామాజిక సంస్కరణలు కథలలో ప్రధానాంశాలు

- ద్రవిడ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎం. దొరస్వామి

కుప్పం, మేజర్ న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న ఎస్ఎంటి మాలతి చందూర్ ఎండోమెంట్ లెక్చర్ సిరీస్ ఫర్ వర్క్ షాప్ లో భాగంగా "దక్షిణ భారతీయ కథా నవలా సాహిత్యాలలో స్త్రీల సమస్యలు – స్పందనలు, పరిష్కారాలు" మహిళా సమస్యలపై రెండు రోజుల వర్క్ షాప్ ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా ప్రారంభించారు. దక్షిణ భారతీయ కథలు, నవలల్లో ప్రతిఫలించే మహిళా సమస్యలు, వాటికి వచ్చిన ప్రతిస్పందనలు మరియు పరిష్కార మార్గాలపై ఈ వర్క్ షాప్ విశదంగా చర్చించనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎం. దొరస్వామి పాల్గొని మాట్లాడుతూ 19వ శతాబ్దం చివరలో పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో ఆధునిక చిన్నకథ రూపుదిద్దుకుంది. ఈ దశలో కందుకూరి వీరేశలింగం వంటి సంస్కర్తలు సామాజిక అంశాలపై రచనలు చేసి కథా ప్రక్రియకు నూతన దిశను చూపించారు. కుటుంబ వ్యవస్థ, మహిళా విద్య, సామాజిక సంస్కరణలు కథలలో ప్రధానాంశాలయ్యాయని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ శ్యామల మాట్లాడుతూ అన్ని భాషల్లో వెలువడిన సాహిత్యంలో స్వరూపంలో మార్పు ఉన్నప్పటికీ ప్రకటించిన వేదనలో మాత్రం ఏకరూపత కనిపిస్తుందని అన్నారు. ప్రారంభ సమావేశంలో ఈ కార్యక్రమ కన్వీనర్ డా. పళని మాట్లాడుతూ దక్షిణ భారతీయ సాహిత్యాల్లో కథలు, నవలల్లో ప్రతిఫలించిన స్త్రీల సమస్యలు, వాటిపై రచయితల స్పందనలు, సూచించిన పరిష్కారాలు అంశంగా రెండు రోజుల ఉపన్యాస పరంపర రూపొందించామని ఆయన తెలిపారు. మొదటి రోజు కథలపై, రెండో రోజు నవలల పై మొత్తం 10 ఉపన్యాసాలు ఉండగా, ప్రతీ ఉపన్యాసం తరువాత చర్చకు ప్రత్యేక సమయం కేటాయించామని పేర్కొన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయం నాలుగు ద్రావిడ భాషల తులనాత్మక అధ్యయన దృష్టికి అనుగుణంగా ఈ కార్యక్రమం "సజీవ సంభాషణ"గా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమాంతంలో అన్ని పత్రాలను బహుభాషల రూపంలో, అనువాదాలతో పుస్తకంగా ప్రచురిస్తామని, అలాగే ఈ ఉపన్యాస పరంపరకు సంపూర్ణ ప్రేరణ, ఆధారం శ్రీమతి మాలతి చందూర్ పదాన్యత వల్ల సాధ్యమైందని డా. పళని స్పష్టం చేశారు. తర్వాత జరిగిన ఉపన్యాసాల పరంపరలు యోగి వేమన విశ్వవిద్యాలయం ఆచార్యులు వినోదిని 20వ శతాబ్దంలో వచ్చిన కథలను విశ్లేషిస్తూ వివిధ రూపాల్లో స్త్రీలకు జరుగుతున్న అన్యాయాలను దుయ్యబట్టారు. తిరునల్వేలి నుండి వచ్చిన తమిళ ఆచార్యులు విమల మాట్లాడుతూ లింగ వివక్ష ద్వంద్వనీతి వలన స్త్రీలకు జరుగుతున్న అన్యాయాలను వివరించారు. కాలికట్ విశ్వవిద్యాలయం నుండి వచ్చిన ఆచార్యులు శ్రీకళా ముల్లెస్సరి స్త్రీవాదంలో ఉన్న వివిధ రకాలైన దృక్కోణాలను వివరంగా చెప్పారు. కర్ణాటక విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ మల్లెక గంటి కన్నడ కథా సాహిత్యంలో వచ్చిన స్త్రీల సమస్యలపై చక్కని విశ్లేషణ చేశారు. తర్వాత ప్రసంగించిన ప్రముఖ స్త్రీవాద రచయిత్రి డాక్టర్ కే ఎన్ మల్లేశ్వరి తెలుగు కథల్లో స్త్రీల సమస్యలను స్పర్శిస్తూ వెలువడిన అనేక విభిన్నమైన వస్తు కథలను వివరంగా చెప్పారు. ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయంలో సాహిత్య అధ్యయనానికి, ముఖ్యంగా మహిళా సమస్యలపై లోతైన చర్చలకు వేదికగా నిలుస్తుందని అధ్యాపకులు, పరిశోధకులు తమ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయం,పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్డా. పి.ఎస్. గణేశమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పొలం వివాదంలో దాడి

- ఇద్దరు ముద్దాయిలకు 3 సంవత్సరాల జైలు శిక్ష

తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ : తిరుపతి జిల్లా ఎస్పీఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు కేసులపై కఠినంగా చర్యలు తీసుకుంటూ, న్యాయపరమైన ప్రక్రియలను వేగవంతం చేయడం ద్వారా నేరస్తులకు శిక్షలు పడేలా పోలీసులు కృషి చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో డక్కిలి పోలీస్. పరిధిలో మావిళ్లపల్లి చలపతి, తండ్రి పిచ్చినాయుడు, (70), మోపూరు వెలంపల్లి గ్రామం, డక్కిలి మండలం. ముద్దాయిలు మోరవనేని పార్వతమ్మ, భర్త శ్రీనివాసులు, (62)మోరవనేని ఈశ్వరమ్మ, భర్త రామచంద్రయ్య(51) (ఇద్దరూ మోపూరు వెలంపల్లి గ్రామం, డక్కిలి మండలం నివాసితులు) గతంలో ఫిర్యాదుదారుడు ముద్దాయిల మధ్య పొలం విషయంలో వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో 12.11.2019 నాడు ఫిర్యాదుదారుడు తన గ్రామ తలారీ (వి ఆర్ ఏ)ని వెంట తీసుకుని పొలం వద్దకు వెళ్లగా, అక్కడికి వచ్చిన ముద్దాయిలు గ్రామ వి ఆర్ ఏ విధులను అడ్డుకొని, ఫిర్యాదుదారునిపై కాళ్లతో, చేతులతో దాడి చేసి, చంపుతామని బెదిరించారు. ఈ మేరకు నమోదు చేసిన కేసును దర్యాప్తు చేసి, పటిష్టమైన సాక్ష్యాధారాలతో కోర్టులో ప్రవేశపెట్టగా, గౌరవ వెంకటగిరి కోర్టు వారు సాక్ష్యాధారాలు పరిశీలించి, సాక్షులను విచారించి 26.02.2026 న తీర్పు వెలువరించారు. గౌరవ న్యాయమూర్తి యస్. విష్ణు వర్మ పై పేర్కొన్న ఇద్దరు ముద్దాయిలకు తలా 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 9,000 జరిమానా విధించారు. ఈ కేసును సమర్థవంతంగా నడిపిన ఏ పి పి. స్వాతి రెడ్డి , దర్యాప్తు అధికారి డక్కిలి యస్ ఐ. శివ శంకర రావు డక్కిలి కోర్టు కానిస్టేబుల్ తిరుమల ని జిల్లా ఎస్పీ అభినందించారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ. ప్రజలు వ్యక్తిగత వివాదాలను చట్టబద్ధ మార్గాల్లో పరిష్కరించుకోవాలని, హింసాత్మక చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

క్రికెట్ స్టేడియంలో ఎమ్మెల్యే బొజ్జలతో దేశం నేతలు

శ్రీకాళహస్తి, మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి సభ్యులు క్రికెట్ పోటీలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డితో శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నేతలు నాగమల్లి దుర్గాప్రసాద్, కన్నలి ప్రతాపరెడ్డి, కన్నలి మోహన్ రెడ్డి, యశ్వంత్, రమణ తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ లేకపోతే భారీ పెనాల్టీలు.. కోర్టు కేసులు తప్పవు

నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఎస్.కె ఫజులుల్లా

నాయుడుపేట, మేజర్న్యూస్: నాయుడుపేట పురపాలక పరిధిలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు తమ ట్రేడ్ లైసెన్స్‌లను తక్షణమే తీసుకోవాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఎస్.కె ఫజులుల్లా హెచ్చరించారు. ఫిబ్రవరి 28వ తేదీ లోపు ఎటువంటి పెనాల్టీ లేకుండా ఫీజు చెల్లించే అవకాశం ఉందని, ఆ తర్వాత భారీ జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. నిబంధనలు, పెనాల్టీల వివరాలు ఫిబ్రవరి 28 లోపు ఎటువంటి పెనాల్టీ (జరిమానా) లేకుండా ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించవచ్చు అని ఆయన అన్నారు. మార్చి 31 లోపు గడువు దాటిన వారు 25% పెనాల్టీతో కలిపి ఫీజు చెల్లించాల్సి ఉంటుంది అని అన్నారు. మార్చి తర్వాత ఏకంగా 50% పెనాల్టీ విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు. లేబర్ లైసెన్స్ ఉంటే సరిపోదు కొందరు వ్యాపారస్తులు కేవలం 'లేబర్ లైసెన్స్' ఉంటే సరిపోతుందని భావిస్తూ మున్సిపాలిటీ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవడం లేదని, ఇది చట్టరీత్యా నేరమని కమిషనర్ గుర్తు చేశారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసే వారిపై తనిఖీలు నిర్వహించి, నోటీసులు జారీ చేయడమే కాకుండా కోర్టులో కేసు ఫైల్ చేసి భారీ జరిమానాలు విధిస్తామని అన్నారు. కావున నాయుడుపేట పట్టణంలోని వ్యాపారస్తులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఫిబ్రవరి 28 లోపు తమ ఫీజులను చెల్లించి చట్టపరమైన ఇబ్బందుల నుండి తప్పుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

ఇరిగేషన్ ఏఈ రైతుల కడుపు కొడుతున్నారు

పెళ్లకూరు మేజర్ న్యూస్ : ఇరిగేషన్ ఏఈ మండలంలో చిల్లకూరు గ్రామానికి చెందిన రైతుల కడుపు కొడుతున్నారని మాజీ ఎన్.డి.సి.సి.బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక పోలిస్ స్టేషన్ నందు ఇరిగేషన్ ఎఈ పై,నీటిని ఆపేందుకు ప్రోత్సహించిన వ్యక్తులపై సర్కిల్ ఇన్స్పెక్టర్ సంఘమేశ్వర్ రావు కు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చిల్లకూరు పరిధిలో ఉన్న చెరువులోని నీటిని ఎవరు వాడరాదని అదే గ్రామానికి చెందిన నీటి సంఘం అధ్యక్షులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నీటిని ఇరిగేషన్ ఏఈ ఆపేయడం జరిగిందని మండిపడ్డారు. నీటిని ఆపేయడం వల్ల అయకట్టు కింద ఉన్న సుమారు 40 ఎకరాల వరి భవిష్యత్ లో ఎండిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వస్తుందన్నారు. ఆయకట్టు కింద సెంటు భూమి కూడ లేని వ్యక్తికి నీటి సంఘం అధ్యక్షులు ఎలా అయ్యారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అయన వెంట మండల ఎంపిపి పోలంరెడ్డి శేఖర్ రెడ్డి,చిల్లకూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి,రైతులు ఉన్నారు.

అవినీతి మత్తులో నిద్రపోతున్న టిటిడి అధికారులు..

-టెండర్ గడువు ముగిసినా షాపులను ఎందుకు స్వాధీనం చేసుకోలేదు?
-కురుక్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు తుమ్మ ఓంకార్

తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్ తిరుమలలో టెండర్ గడువు ముగిసిన 84 దుకాణాలను టీటీడీ అధికారులు స్వాధీనం చేసుకోకుండా, వాటికి పబ్లిక్ వేలం నిర్వహించకుండా నిర్లక్ష్యం వహిస్తూ అవినీతి మత్తులో నిద్రపోతున్నారని కురుక్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు తుమ్మ ఓంకార్, శివకామేశ్వరి పీఠం పీఠాధిపతి శివానంద స్వామి ప్రశ్నించారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. టిటిడి బోర్డు తీర్మానాలను సైతం ఎస్టేట్ అధికారి ఉల్లంఘిస్తున్నారన్న అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. టెండర్ గడు ముగిసిన 84 దుకాణాలను స్వాధీనం చేసుకోవాలని టీటీడీ ఈవో,అడిషనల్ ఈవో లకు రెండు దఫాలుగా ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. గత నలభై ఏళ్లుగా టెండర్లు జరుపకుండా పాత వారికే షాప్ లను కొనసాగించడం ఎండోమెంట్స్ చట్టానికి, టిటిడి నిబంధనలకు పూర్తిగా వ్యతిరేకమన్నారు. గత వైసిపి పాలనలో 2022 ఏప్రిల్ 30వ తేదీన బోరు తీర్మానం నెంబర్ 18 ప్రకారం 2001 నుంచి 2022 వరకు లైసెన్సను క్రమబద్ధీకరించి 2022 ఏప్రిల్ ఒకటి నుంచి 2025 మార్చి 31వ తేదీ వరకు పొడిగించి అనంతరం తప్పనిసరిగా పబ్లిక్ వేలం నిర్వహించాలని తీర్మానం చేయడం జరిగింది అన్నారు. తర్వాత వచ్చిన కూటమి ప్రభుత్వంలో కూడా 2025 సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఆరు నెలలు మాత్రం పొడిగించారు. గత నలభై ఏళ్లుగా టెండర్లు లేకుండా అవే దుకాణాలను కొనసాగిస్తున్నారని, అప్పట్లో ఎవరైతే షాపులు తగ్గించుకున్నారో వారి వారసులు ఇప్పటికే కొనసాగించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. 84 దుకాణాలకు గానూ ప్రస్తుతం 57 మాత్రమే ఉన్నట్లు రికార్డుల్లో చూపడం మోసం కదా అని ప్రశ్నించారు. ఎండోమెంట్ రూల్ 1990 రూల్ 147 ప్రకారం లీజు గరిష్టంగా మూడు సంవత్సరాల మాత్రమేనని, సబ్లీ నిషేధమని అన్నారు. ఈనెల 28వ తేదీ జరగబోవు సమావేశంలో వీటిపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. స్వామివారి పాస్తుల పరిరక్షణ కోసం మహా ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. సమావేశంలో రుద్రగిరి స్వామి, జై హిందుస్థాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, నీలకంఠ,అశోక్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకై ప్యానల్ చర్చ

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని ఇండియన్ నాలెడ్జ్ సిస్టం విభాగం ఆధ్వర్యంలో రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాల నివారణపై ఐ కేర్ సమగ్ర దృక్పథం అనే అంశంపై ప్యానల్ చర్చ నిర్వహించారు. గురువారం విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమానికి విసి ప్రొ.జిఎస్ఆర్ కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా, మంత్రరాజ పీఠం పీఠాధిపతి డి.పి.ఎస్.కె.వి.ఎన్. సింహయాజీ స్వామీజీ ప్రత్యేక ఆహ్వానితులుగా, జిల్లా రవాణా శాఖ సంయుక్త కమిషనర్ డాక్టర్ కృష్ణవేణి ప్యానల్ చర్చలో పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదంలో నివారణకు ఆధునిక రవాణా నియమాలు చర్చించడమే ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. వైద్య విధానాలను భారతీయ జ్ఞాన వ్యవస్థల సమగ్ర సూత్రాలతో యోగా, ఆయుర్వేదం, నైతిక అవగాహన విలువల ఆధారిత విద్య సమన్వయం చేసి సమర్థవంతమైన నివారణ వ్యూహాలను అన్వేషించాలన్నారు. ప్రొ.శివరాం రామకృష్ణ భట్, ప్రొ.ఆర్.వి.కుమార్, డా.జి.రవి ప్రభు, డా. జ్యోతి కళావతి, డా.పి.మురళీకృష్ణ, డా.విష్ణు ప్రసాద్, డా.తపన్ కుమార్ ఘడాయ్, ప్రొ. రాధా గోవింద త్రిపాఠి, డా.జె.రాధా, డా. ఆర్. లక్ష్మీనారాయణ, డా. రాహుల్ కుమార్ శర్మ, డా.లోకేశ్వర్ కెసిఎస్, డా. డి.జ్యోతి ఉన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించిన తో పాటు ప్రమాదల నివారణ తగ్గింపుకు సెమిస్టర్ చర్యలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇందులో ప్రముఖ విద్యావేత్తలు వైద్య నిపుణులు యోగ ఆయుర్వేద పండితులు రవాణా శాఖ అధికారులు మేధావులు పాల్గొన్నారు.

యాదవ కార్పొరేషన్‌కు 6వేల కోట్లు కేటాయించాలి

-ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ యాదవ్

తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా బీసీ కులాలలో అత్యధిక జనాభా కలిగిన సామాజిక వర్గం యాదవ కులమని, అలాంటి యాదవులకు రెండు లక్షల కోట్లకు పైగా వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టే ప్రభుత్వం.. యాదవ కార్పొరేషన్ కు 6వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తిరుపతికి చెందిన తుంటి సుధా యాదవ్ ను యాదవ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాదవులు విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయ రంగాలలో ఇప్పటికీ వెనకబడి ఉన్నారని వాపోయారు. రాష్ట్రం విడిపోయాక 2014 నుండి 2019 వరకు టిడిపి ప్రభుత్వంలో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేశారే కానీ ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదన్నారు. తరువాత 2019 నుంచి 2024 వరకు పరిపాలించిన వైసీపీ ప్రభుత్వం కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేసింది అయితే ఒక రూపాయి కూడా కేటాయించలేదని, రెండు పార్టీలు ఒకటేనని మండిపడ్డారు. యాదవ కులస్తుల లోని గొర్రెల కాపరులకు సబ్సిడీ లోన్లను ప్రభుత్వం ఇవ్వాలని బ్యాంకులకు చెప్పినా, హామీ లేనిదే తాము లోన్లు ఇవ్వమని బ్యాంకులు చెప్పడం బాధాకరమన్నారు. కర్ణాటక ప్రభుత్వం చేస్తున్నట్లు ఒకటి హామీలేని రుణాలను బ్యాంకుల ద్వారా ఇప్పించడం, లేనిపక్షంలో ప్రభుత్వమే నేరుగా గొర్రెల కాపరులకు, గోమాతల పెంపకం దారులకు గొర్రెలను, గేదెలను,ఆవులను కొని అందించాలని డిమాండ్ చేశారు. యాదవ సంక్షేమ సంఘం ప్రతి మండలంలోని పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో కార్యాలయం పరిధిలో యాదవులకు ఏ చిన్న సమస్య వచ్చినా తమ కమిటీ సభ్యులు వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. అనంతరం సంఘం రాష్ట్ర కార్యదర్శి తుంటి సుధా యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. సంఘం బలోపేతానికి గ్రామస్థాయి నుంచి కమిటీలు వేసి తమ కార్యకలాపాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

విద్యార్థుల్లో చైతన్యం నింపిన సీఐ

గుడుపల్లి, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో ధైర్యం, క్రమశిక్షణతో పాటు సామాజిక బాధ్యతాభావాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్ సిబ్బందితో కలిసి గుడిపల్లి మండలం కొడతనపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించారు. పాఠ శాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్య క్రమం సందర్భంగా ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సంద ర్భంగా సీఐ మల్లేష్ యాదవ్ విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతో పాటు మంచి విలువలు అలవరు చుకుంటేనే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని సూచించారు. చిన్న వయస్సులోనే ధైర్యం, క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించుకోవాలని తెలి పారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, వాటి వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిం టుందని వివరించారు. అలాగే పెరుగు తున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పోలీసులు అందించిన సూచనలు విద్యార్థుల్లో మంచి స్పందనను కలిగించాయి.

హైవేపై తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి: సిఐ

- వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై అవగాహన - వాహనాలకు సరైన రికార్డులు లేకపోతే ఈ చలానా

చంద్రగిరి, మెజర్ న్యూస్: తిరుపతి జిల్లాలో పోలీసులు రోడ్డుపై ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఎక్కడపడితే అక్కడ వాహనాల తనిఖీలు చేస్తూ హెల్మెట్ ధరించడంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు చంద్రగిరి పోలీసులు. వాహనాలకు సరైన రికార్లేడులు లేకపోతే ఈ చలానా రూపంలో అపరాధం విధిస్తున్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం పరిధిలో రెండు జాతీయ రహదారులు ఉన్నాయి. ఈ రహదారిల్లో రోడ్డు ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయి. గత వారం రోజుల్లో జరిగిన రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే తొమ్మిది ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో ఐదు మంది మృతి చెందగా, మరో ఐదు మందికి గాయాలయ్యాయి. ఇలా ప్రమాదాలు చూస్తుంటే ఎక్కువగా ద్విచక్ర వాహనాల్లో ప్రయాణిస్తున్న వారే ప్రమాదంలో మృత్య వాత పడుతున్నారు. ఈ ప్రమాదాలను నివారించాలంటే ముందుగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంపై అవగాహన పెంచుకోవాలి. హెల్మెట్ ధరించడం వలన ప్రాణాలను కాపాడుకోవచ్చని వాహనదారులు తెలుసుకోవాలి. అందుకే చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు విడివిడి గ్రూపులుగా ఏర్పడి పూతలపట్టు నాయుడుపేట, మదనపల్లి తిరుపతి జాతీయ రహదారిలో వాహనాలను విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. తనిఖీలు నిర్వహిస్తూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ మాట్లాడుతూ, పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిలో ప్రమాదాలను నివారించే క్రమంలో వాహన తనిఖీలు నిర్వహించి ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువగా ద్విచక్ర వాహనాల ప్రయాణించే వాహనదారులే ప్రమాదాల గురియై, కొంతమంది మృతి చెందుతూ మరి కొంతమంది అంగవైకల్యానికి గురి అవుతున్నారని ఆయన పేర్కొన్నారు. హైవేలో ప్రయాణించాలంటే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన వాహనదారులకు సూచించారు.

అన్నదాన కార్యక్రమంలో అమెరికా వాస్తవులు

కార్వేటినగరం, మేజర్‌న్యూస్: మండలంలోని గురువారం అమెరికా వాస్తవులు రమేష్,

జగదీష్ కుటుంబం ఆధ్వర్యంలో వేణుగోపాల స్వామి, వరద వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం లోని పరిసరాలను సుందరీ కరంగా వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. అన్నదానం చేసిన భక్తులకు ఆలయ ఈఓ, అర్చకులు మర్యాదలతో అర్చనలు చేసి ప్రసాదాలు అందించారు.

వృథాగా పోతున్న నీరు- పట్టించుకోని అధికారులు

పలమనేరు మేజర్‌న్యూస్: రూరల్ మండలంలోని జగమర్ల గ్రామంలో వృథాగా పైప్‌లైన్

లీకేజీ కావడంతో గ్రామంలో ప్రధాన రహదారి గుండా నీరంతా వృథాగా వెళ్ళిపోతుంది. అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని అక్కడ ప్రజలు తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ గ్రామంలో వేసవికాలం దృష్ట్యా ఇలా పైప్‌లైన్‌లో నీరు వృథాగా పోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా గ్రామానికి ప్రధాన రహదారిపై నీరు ప్రవహించడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ సచివాలయ సిబ్బంది కూడా అధికారుల దృష్టికి తేవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో వృథాగా పోతున్న నీటిని వెంటనే పైప్ లైన్ కు మరమ్మత్తులు చేసి నీటిని అరికట్టాలని జగమర్ల గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం

వి.కోట మేజర్‌న్యూస్: చిత్తూరు జిల్లా వి.కోట స్కూల్ బస్సు బైక్‌ను ఢీ కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. గురువారం సాయంత్రం వి.కోట పోలీస్ స్టేషన్ పరిధిలోని దాసార్లపల్లి గ్రామంలో కుప్పం పలమనేరు జాతీయ రహదారి లో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సోమశేఖర్ రెడ్డిలిపారు.

బస్సులను శుభ్రపరిచే సిబ్బందికి సీఎంఈ సత్కారం

తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్: ఏపీఎస్‌ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి జగదీష్ ఆదేశాల

మేరకు, తిరుమల డిపోలోని బస్సులను శుభ్రపరిచే సిబ్బందిని జిల్లా చీఫ్ మెకానికల్ ఇంజనీర్ టి.బాలాజీ గురువారం డిపో నందు సమావేశం ఏర్పాటు చేసి వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. సీఎంఈ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని డిపోల కంటే కూడా తిరుమల డిపోలో మెరుగైన శుభ్రత కనపరిచిన సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. వారందరికీ డిపోమేనేజర్ మునిచంద్ర, ఎంఎఫ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తేనేరు బిస్కెట్లను అందజేసి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. సన్మానం పొందిన వారిలో సిబ్బంది టీ.కృష్ణప్ప,టి.పురుషోత్తం, డి.నారాయణ, ఎస్వి.రమణ, టి.రమేష్, ఎస్.రాజారాణి, టి.తిరుపతమ్మ, ఎస్. అనసూయ, సి.రాజేశ్వరి, కే.రాజేశ్వరి ఎం.దొరసానమ్మ ఉన్నారు. కార్యక్రమంలో సెక్యూరిటీ సిబ్బంది వివిధ ఔట్సోర్సింగ్ సిబ్బంది గ్యారేజీ ట్రాఫిక్, వివిధ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో మెలగాలి

ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్: సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో మెలగాలని బోడి రెడ్డిపూర్ణ ప్రకాష్ రెడ్డి అన్నారు గురువారం ఎస్ఆర్ పురం మండలం మంగుంట ఆది ఆంధ్రవాడ గ్రామానికి చెందిన మాతయ్య సతీమణి విమలమ్మ అనారోగ్యంతో వారం క్రితం మృతిచెందింది. గురువారం మాతయ్య భార్య విమలమ్మ ఉత్తర క్రియల సందర్భంగా మాతయ్యకుటుంబానికి బోడి రెడ్డి చిన్న స్వామి రెడ్డి కుమారుడు బోడి రెడ్డి పూర్ణ ప్రకాష్ రెడ్డి కుటుంబాన్ని ఓదార్చారు. బోడిరెడ్డి పూర్ణ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మంగుంట ఆదిఆంధ్ర

వాడ గ్రామానికి చెందిన మాతయ్య విమలమ్మ కుమార్తెలకు అండగా నేనుంటానని వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని బోడి రెడ్డి పూర్ణప్రకాష్ రెడ్డి తెలియజేశారు.

కారుణ్య నియామకలలో తీవ్ర నిర్లక్ష్యం

స్పందించి తగు చర్యలు తీసుకోండి

ఏపీ ట్రాన్స్‌కో ఎస్ఇకి మండ్యం సుధాకర్ విజ్ఞప్తి

తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్: విద్యుత్ సంస్థలో కారుణ్య నియామకాల లో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతోందని,మీరు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని ఏపీ ట్రాన్స్కో ఎస్ఈ కే.కరుణాకర్‌కు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీ ఈసీఈఏ జి – 3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఎస్ఈ చాంబర్ కు వెళ్లి ఆయనను కలిసి విద్యుత్ కాంటాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. ప్రత్యేకంగా 132 కెవి ఐరాల సబ్ స్టేషన్ లో ఎన్నో ఏళ్లుగా కారుణ్య నియామకం పెండింగ్లో ఉండటం వల్ల సంబంధిత కార్మిక కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందని వాపోయారు. అలాగే 132 కెవి సోమలకు చెందిన కార్మికుడి కుటుంబంలో అతని కూతురు అంగవైకల్యంతో బాధపడుతున్నప్పటికీ ఇప్పటివరకు నియామకం జరగకపోవడం బాధాకరమన్నారు. అదేవిధంగా పుత్తూరు 132 కెవి నాగలాపురం పరిధిలో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను తక్షణం పరిశీలించి సంబంధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఎస్ఇకి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా కార్మికుల కుటుంబాల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకుని పెండింగ్లో ఉన్న అన్ని కారుణ్య నియామకా లను తక్షణం పూర్తి చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై రెండు రోజుల క్రితం జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ (హెచ్ఆర్ అండ్ అడ్మిన్) జి.సూర్య ప్రవీణ్ చందు ను కలిసి సమస్యను వివరించడం జరిగిందన్నారు. దీనికి స్పందించిన ఎస్ఈ మాట్లాడుతూ విద్యార్హతలు అలాగే వయస్సు పరిమితులపై రాతపూర్వక స్పష్టత కోరుతూ పై అధికారులకు ఇప్పటికే తాము లేఖ రాయడం జరిగిందన్నారు. అక్కడి నుంచి స్పష్టత రాగానే వెంటనే నియామక ప్రక్రియను చేపడతామని హామీ ఇచ్చారు.

వడ్డెర్లకు పెద్దపీట వేసిన పార్టీ టిడిపి

మాజీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ళ మురళి

తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్: వడ్డెర్లకు అత్యంత గౌరవమిచ్చి, వారిని

అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా ప్రోత్సహించి పెద్దపీట వేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క టిడిపి పార్టీయేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షుడు, మాజీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ళ మురళి ఆనందం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014-19 మధ్యకాలంలో వడ్డెర ఫెడరేషన్ కార్పొరేషన్‌గా చేసిన ఘనత, అలాగే వడ్డెరలను ఎస్టీలు చేర్చాలని సత్యపాల్ కమిటీ వేసి జీవో నెంబర్ 1703 జారీచేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుదని అన్నారు. వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి 132 కోట్ల రూపాయలను కేటాయించి ప్రతి సభ్యుడికి లక్ష రూపాయల సబ్సిడీ రుణాన్ని బ్యాంకుల ద్వారా ఇప్పించి ఆదుకున్న ఘనత టిడిపి పార్టీదేనన్నారు. ఆదరణ 2 పథకం కింద కులవృత్తి చేతుర్తిదారులకు పనిముట్లు, యంత్రాలు అందించి ఆదుకున్న పార్టీ టిడిపి అన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెర్ల పై జరుగుతున్న దాడులను అరికట్టాలని జిల్లా వెల్ఫేర్ కమిటీ ఇచ్చిన ఘనత కూడా టిడిపి దేనన్నారు. అనంతరం గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా వడ్డారులకు తీవ్ర అన్యాయం జరిగిందని, వడ్డెర కార్పొరేషన్ నిధులు కేటాయించకుండా ఇచ్చిన జీవోను కూడా రద్దుచేసి తమకు తీవ్ర అన్యాయం చేసిన ఘనత పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఎద్దేవా చేశారు. 2024 లో తిరిగి టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ వడ్డెర్ల ఆరాధ్య దైవమైన వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించి ఘనంగా నిర్వహించడం, అదేవిధంగా తిరుపతి నడిబొడ్డున ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఓబన్న విగ్రహాన్ని ప్రతిష్టించి తమ గౌరవాన్ని కాపాడిన గొప్ప వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. సమావేశంలో సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు గుంజి మదన్మోహన్, రాయలసీమ అధ్యక్షుడు దేవళ్ళ శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు తంబిశెట్టి రవీంద్ర, తిరుపతి అధ్యక్షుడు కోటకొండ లక్ష్మణ్ కుమార్, చంద్రగిరి రోశయ్య, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు తన్నేరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉద్యమి సభ్యత్వ నమోదు సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు

పుంగనూరు మేజర్‌న్యూస్: పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లాలో నిర్వహించిన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ , జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ చైర్మన్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శ్రీనివాస్ , ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు అధికారి కృష్ణ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఉద్యమి సభ్యత్వం తీసుకోవడం ద్వారా తీసుకున్న వ్యక్తికి ఏదైనా ప్రమాదం జరిగితే 50 వేల రూపాయలను అలాగే మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా అందిస్తారని అన్నారు. పవన్ కళ్యాణ్ నీతికి నిజాయితీకి నిబద్ధతకు మారుపేరు గల వ్యక్తి అని ఆయన అడుగుజాడల్లో మనమందరం నడిచి పార్టీని బలోపేతం చేద్దామన్నారు. రాష్ట్రంలోని పుంగనూరు నియోజకవర్గాన్ని ఉద్యమి సభ్యత్వంలో మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. ఈ

కార్యక్రమంలో పిఓసి చిన్న రాయల్ పుంగనూరు డిసిసిబి చైర్మన్ పగడాల రమణ ఉమ్మడి చిత్తూరు జిల్లా జిల్లా ప్రోగ్రాం సెక్రటరీ చైతన్య రాయల్ నియోజకవర్గ నాయకులు సోమశేఖర్ మండల రూరల్ అధ్యక్షులు విరుపాక్షి పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ పాముల హరి బాలాజీ నాయక్ హరి నాయక్ భీమగానిపల్లి జనార్దన్ రాయల్ కిషోర్ రాయల్ సుబ్రహ్మణ్యం నందు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పండుగలా జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు

రాష్ట్రంలో తిరుపతిని అగ్రస్థానంలో నిలపాలన్నదే లక్ష్యం.. డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్...

తిరుపతి, మేజర్‌న్యూస్ : తిరుపతి నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం పండుగ లా ప్రారంభించారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం ఎన్జీవో కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే తనయుడు అరణి మదన్ తన క్రియాశీలక సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలలో అత్యధిక క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసిన నియోజకవర్గంగా తిరుపతి గత ఏడాది నిలిచిందని, ఈసారి కూడా తిరుపతి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలపాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారన్నారు. ప్రతి మండలంలో ప్రతి వార్డులు స్థాయిలో పార్టీ నాయకులు కార్యకర్తలు బాధ్యతగా పనిచేసే సభ్యత్వ లక్ష్యాలను అధిగమించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ దూరదర్శక ఆలోచించి పార్టీ భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని క్రియాశీలక సభ్యత్వ విధానాన్ని తీసుకువచ్చారని పేర్కొన్నారు. అనంతరం జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి మాట్లాడుతూ జన సైనికులు వీర మహిళలు అందరికీ భద్రత గౌరవం ప్రాధాన్యత కల్పించే విధంగా సభ్యత్వాన్ని రూపకల్పన చేసిన ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని చెప్పారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా నిలిచే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు ఇంటింటికి తీసుకెళ్లడంతో పాటు క్షేత్రస్థాయిలోని సమస్యలు తెలుసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారని చెప్పారు. 2023 సంవత్సరంలో 4124 మంది సభ్యత్వం తిరుపతిలో ఉంటే, 2025 నాటికి 1665 మందికి చేరి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ఉద్యమికి ఐదు లక్షల బీమా సౌకర్యం పార్టీ కల్పించి వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తున్నదని చెప్పారు ఉద్యమి సహజ మృతికి లక్ష రూపాయలు చిన్న ప్రమాదానికి 50వేల రూపాయలు ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంటే రెండు లక్షల బీమా లభిస్తుందని పేర్కొన్నారు. నామినేటెడ్ పదవులలో పార్టీ నాయకత్వం పదవులలో సభ్యత్వం ఉన్నవారికి ప్రధాన తేవడం జరుగుతుందని చెప్పారు. వచ్చే నెల 10వ తేదీ వరకు జరిగే సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకుల వనజాతో పాటు సుభాషిని, మునస్వామి, వీర మహిళలు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మోసకారి గంగ జానకిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

-పోలీసు అధికారులకు బాధితుడి విజ్ఞప్తి

తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్ తనను మోసం చేసి రెండవ వివాహం చేసుకుని, తన ఆస్తిపై కన్నేసి దానిని చేజిక్కించుకోవాలని కుట్రతో తప్పుడు పత్రాలు సృష్టించి తమను అన్ని విధాల ఇబ్బందులకు గురి చేస్తున్న మోసకారి తన మాజీ భార్య గంగ జానకి పై తక్షణం చట్టపరమైన చర్యలు తీసుకుని శిక్షించాలని బాధితుడు ఓ.క్రాంతి కుమార్ పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తనకు కే గంగ జానకికి 2014 మార్చిలో ప్రేమ వివాహం జరిగిందని, 2018లో ఒక కుమార్తె జన్మించిందని తెలిపారు. ఆ సమయంలో ఆమె కుటుంబీకులు ఎవరూ లేకపోవడంతో తానే ఆమెకు అండగా నిలిచానన్నారు.పాప పుట్టిన తర్వాత కొన్నేళ్ళకు ఆమెకు ఇదివరకే హైదరాబాద్కు చెందిన హజరత్ రెడ్డి అనే వ్యక్తితో వివాహం జరిగిందని తెలిసిందన్నారు.ఆ విషయం ఆమెను అడగ్గా గతంలో గొడవల వల్ల విడిపోయామని తనను నమ్మించిందన్నారు.ఆ తరువాత 2024 మార్చిలో ఉద్యోగం పేరుతో హైదరాబాద్ వెళ్లిన ఆమె కొద్ది రోజుల తర్వాత "నెల్లూరు చిన్నారెడ్డి చేపల పులుసు"అనే రెస్టారెంట్ పెట్టానని, తనకు అకస్మాత్తుగా మొదటి భర్త కనిపించి తిరిగి తనను పెళ్లి చేసుకున్నాడని, కావున విడాకులు కావాలని ఆమె డిమాండ్ చేసిందని వాపోయారు.ఈ వార్త విని తాను డిప్రెషన్ కు గురై ఆత్మహత్యకు పాల్పడి కొద్దిరోజులు తిరుపతిలోని శ్రీ హాస్పిటల్ నందు ఉండడం జరిగిందని వివరించారు. ప్రధానంగా తిరుమల లో ఉన్న తమ షాపు పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్తి. ఆస్తిపై ఆమె తప్పుడు ప్రచారాలు చేస్తూ ఫేక్ డాక్యుమెంట్లతో తమను వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.తాము పూర్వీకుల నుంచి తిరుమల కొండపై నివాసం ఉంటున్నామని, ఆస్తిపై ఆమెకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అలాంటి మోసకారి అయిన వ్యక్తిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను అలాగే సంబంధిత అధికారులను కోరుతున్నామన్నారు. సమావేశంలో బాధితుడి సోదరి కె. లక్ష్మి, కుటుంబ సభ్యులు ఓ.రవికుమార్, ఓ. హరిత పాల్గొన్నారు.

బాల్య వివాహం ఒక సామాజిక అనర్థం - ఎంపీ గురుమూర్తి

తిరుపతి ,రెవెన్యూ,మేజర్ న్యూస్. తిరుపతి జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన "బాల్ వివాహ్ ముక్తి రథ్" కార్యక్రమానికి మద్దతు కోరుతూ సంస్థ ప్రతినిధులు తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. దేశవ్యాప్తంగా భారత ప్రభుత్వం మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థల సహకారంతో నిర్వహిస్తున్న 100 రోజుల సుదీర్ఘ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం జరుగుతోందని వారు వివరించారు. జిల్లాలో 30 రోజులపాటు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అవగాహన రథం ద్వారా బాల్య వివాహాల దుష్పరిణామాలు, చట్టపరమైన చర్యలు, బాలల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలు అధికంగా ఉన్న గ్రామాలను గుర్తించి అక్కడ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఎంపీకి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ, "బాల్య వివాహం ఒక సామాజిక అనర్థం మాత్రమే కాదు, అది బాలల భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సమస్య. ప్రతి బాలికకు విద్య, ఆరోగ్యం, భద్రత కల్పించడం మనందరి బాధ్యత. 2030 నాటికి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలనే జాతీయ లక్ష్యానికి అనుగుణంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరం. ఈ కార్యక్రమానికి నా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు.

ఉచిత సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం

పలమనేరు మేజర్ న్యూస్ పలమనేరు పట్టణ ప్రజలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సాయిరాం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. బెంగళూరు నుండి వచ్చే ప్రత్యేక వైద్య నిపుణులు క్యాన్సర్, గుండె, షుగర్ వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారు. ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరం సాయిరాం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరుగుతుంది.

తిరుమల ఘాట్‌లో రోడ్డు ప్రమాదం

- తమిళనాడుకు చెందిన భక్తుడు మృతి

తిరుమల, మేజర్ న్యూస్: తిరుమల నుండి తిరుపతికి వెళ్తున్న మొదటి ఘాట్ రోడ్డులో గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో ఒక భక్తుడు అక్కడికక్కడే మృతి చెందగా మరొక్క భక్తుడి ఆరోగ్య పరిస్థితి కూడా విషమంగా ఉంది. తమిళనాడు రాష్ట్రం, అర క్కోణం తాలూకా, మిట్ట పెట్టె గ్రామానికి చెందిన నటరాజన్ (55) మురళి మునిరత్నం (48) అనే ఇద్దరు భక్తులు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం బుధవారం ద్విచక్రవాహనం లో తిరుమలకు చేరుకొని సాయంత్రం స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం రాత్రి స్వామి వారి ఆలయం ఎదురుగా నిదురించి గురువారం ఉదయం ద్విచక్రవాహనం లో తిరుమల నుండి తిరుపతికి బయలుదేరారు. ఘాట్ రోడ్డులో వేగంగా వస్తున్న వారి ద్విచక్ర వాహనం 30వ మలుపు వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పిట్టగోడను ఢీకొట్టడంతో ఇద్దరు భక్తులు ఎగిరి కింద పడ్డారు. ఈ ఘటనలో ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న నటరాజన్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. వెనుక కూర్చుని ఉన్న మురళి మునిరత్నంకు తీవ్ర గాయాలు అవ్వగా ఘాట్ రోడ్డులో ప్రయాణిస్తున్న భక్తులు తిరుపతి దేవస్థానం సెక్యూరిటీ సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది గాయపడిన భక్తులను పరీక్షించగా నటరాజ్ అనే భక్తుడు అప్పటికే మరణించాడని నిర్ధారించారు. మురళి మునిరత్నం అనే భక్తుడని అంబులెన్స్ లో స్విమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మురళి మునిరత్నం ఆరోగ్య పరిస్థితి కూడా విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. ఈ ప్రమాదంపై తిరుమల పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

అంగన్వాడి వర్కర్స్ జోలె పట్టి నిరసన..

యాదమరి, మేజర్‌న్యూస్ అంగన్వాడి వర్కర్స్ తమ న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలని గురువారం జోలె పట్టి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. సిఐటి యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడి నిరసనలో భాగంగా నాలుగవ రోజు యాదమరి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షురాలు షకీలా మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ న్యాయమైన కోర్కెలు డిమాండ్లు ప్రభుత్వం అమలు చేసే వరకు తమ నిరసన కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్ నెరవేర్చకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిందేపల్లి గ్రామంలో రక్తదాన శిబిరం

ఏర్పేడు మేజర్‌న్యూస్: ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామంలో గురువారం రక్తదాన శిబిరం జరిగింది. శ్రీ ద్రాక్షాయని, పార్వతీ సమేత శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త డాక్టర్ గంగలపూడి గిరిధర్ రెడ్డి అధ్యక్షతన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తిరుపతికి చెందిన రక్షణ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు ఈ శిబిరంలో పాల్గొని రక్తాన్ని సేకరించారు. గ్రామానికి చెందిన సుమారు 35 మంది యువకులు, పెద్దలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. చిందేపల్లి గ్రామం నుండి తిరుపతి ఎస్వీఎస్ కళాశాలకు వెళ్లి చదువు కుంటున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ప్రాణాపాయంలో ఉన్న వారిని ఆదుకోవడానికి రక్తదానం ఎంతో మేలు చేస్తుందని, ఈ శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడోత్సవాల చివరి రోజు క్రికెట్‌ను ఆరంభించిన హెచ్ఎం

యాదమరి, మేజర్‌న్యూస్: పాఠశాల దినోత్సవం మరియు 10తరగతి విద్యార్థులు,సరస్వతి దేవి

పూజా కార్యక్రమం సందర్భంగా మొదటగా క్రిడోత్సావలు ఒకటో రోజున సీనియర్స్, రెండోవ రోజున జూనియర్స్ ఆట,పోటోలు అడించడం జరిగింది. అలాగే మూడవరోజున గురువారం క్రికెట్‌ను హెచ్.యం.ఎ.పి.లలిత అరంభించి, విద్యార్థులకు ఉత్సహం తీసుకు రావడంకోసం బ్యాట్ పట్టి క్రికెట్ కొంత సేవు అడి, తరువాత విద్యార్థుల ఆటను ఆమె మరియు ఉపాధ్యాయులు దగ్గర ఉండి ఆటను పరిశీలించినారు. పాఠశాల వార్షికోత్సవం రోజు భారీ ఎత్తున, వివిధ ఆట, పోటిలు గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుంది అని ఆమె అన్నారు. చదువులతో పాటు, ఆట, పోటిలు కూడా మనోవికాసాని, ఆర్యోగవంతులు ఉంటేనే చదువులు బాగా చదువు కోగలరని అన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

రొంపిచెర్ల-మేజర్‌న్యూస్: నూతన వధూవరులను మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీర్వదించారు. బుధ వారం రాత్రి ఎంయన్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో రొంపిచెర్ల మండలం పెద్దమల్లెల గ్రామానికి చెందిన దేవులపల్లి సురేం ద్రనాథ రెడ్డి కుమారుడు డాక్టర్ దేవులపల్లి హరీష్ కుమార్ రెడ్డి, డాక్టర్ రమ్యరెడ్డిల వివాహానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిచ్చిలి రెడ్డిశ్వర్ రెడ్డి, మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ దేవులపల్లి హరినాథ్ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు చెంచురెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, దేవులపల్లి చాముండేశ్వర్ రెడ్డి (శ్యామ్ రెడ్డి),ప్రశాంత్ రెడ్డి, దేవులపల్లి రామనారాయణరెడ్డి, పుంగనూరు నియోజకవర్గ స్టూడెంట్ వింగ్ అధ్యక్షురాలు పూజిత రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఉచిత సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం

పలమనేరు మేజర్‌న్యూస్: పలమనేరు పట్టణ ప్రజలకు శుక్రవారం ఉదయం 9 గంటల

నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సాయిరాం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. బెంగళూరు నుండి వచ్చే ప్రత్యేక వైద్య నిపుణులు క్యాన్సర్, గుండె, షుగర్ వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారు. ఈ సదవకాశాన్ని పట్టణ రూరల్ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరం సాయిరాం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరుగుతుందన్నారు.

నేర రహిత సమాజాన్ని నిర్మిద్దాం

పెళ్లకూరు మేజర్‌న్యూస్: నేర రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రజలు నడుచుకోవాలని నాయుడుపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంఘమేశ్వర్ రావు అన్నారు.మండలంలోని కొత్తూరు గ్రామ పంచాయతీ నందు ప్రజలతో మమేకమై పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు.శాంతి భద్రతల పర్యవేక్షణతో పాటు ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా, పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొని, గ్రామస్తులకు నేర నివారణ, ప్రజల భద్రత, మహిళలు-పిల్లల రక్షణ, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధం, సైబర్ నేరాల నివారణ, డ్రగ్స్, గంజాయి దుష్ప్రభావాలు, రోడ్డు భద్రత, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాల నివారణ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పోలీసు-ప్రజల మధ్య నమ్మకం మరియు పరస్పర సహకారం పెంపొందించడంలో "పల్లె నిద్ర" కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దారం ఆదిలక్ష్మి,టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్, నాయకులు కోట రమేష్ పాల్గొన్నారు.

మార్చిలో తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి విశేష ఉత్సవాలు

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: మార్చి 3న చంద్రగ్రహణం సందర్భంగా శ్రీ గోవింద రాజస్వామి ఆలయం మూత. మార్చి 5న ఉత్తరా నక్షత్రం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరిస్తారు. మార్చి 6, 13, 20వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఆలయ మాడవీధుల్లో శ్రీ ఆండాళ్ అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. మార్చి 15న శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించ నున్నారు. మార్చి 16న శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఉగాది సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం. మార్చి 19న ఆలయంలో ఉగాది ఆస్థానం. మార్చి 24న రోహిణి నక్షత్రాన్ని పురస్కరించుకుని సాయంత్రం 6 గంటలకు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ పార్థసారధిస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయమిస్తారు. మార్చి 26 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు పంగుణి ఉత్తర ఉత్సవం. మార్చి 27న శ్రీరామ నవమి.

నిరుపేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండ

మండల నాయకులు మాధవ రెడ్డి

పుంగనూరు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎంసీ.పల్లి పంచాయితీకి చెందిన టిడిపి కార్యకర్త సుబ్రమణ్యం అనారోగ్యంతో బాధపడుతున్నారు అతనికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఒక లక్ష 44 వేల రూపాయల చెక్కును టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు అందించామని మండల పార్టీ నాయకులు మాధవ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు చేయూత నందిస్తూ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా పోగ్రామ్స్ కమిటీ సభ్యులు చైతన్య రాయల్, ఎంసి.పల్లి పంచాయతీ అధ్యక్షుడు జి.వెంకటరమణ, బాలాజీ యాదవ్, మధు యాదవ్, ఏపీ వై ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షుడు సుబ్రమణ్యం, సుబ్రమణ్యం, గంగి రెడ్డి, మహేష్ రాయల్, అమర, సూరి తదితరులు పాల్గొన్నారు.

ప్రాచ్యపరిశోధన సంస్థ జర్నల్ ఆవిష్కరణ

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: ఎస్వీయూ ప్రాచ్య పరిశోధన సంస్థ ముద్రిస్తున్న ప్రతిష్టాత్మక జర్నల్ 65 వాల్యూమ్ ను రెక్టార్ ఆచార్య సిహెచ్.అప్పారావు గురువారం ఆవిష్కరించారు. గత ఏడాది ఫిబ్రవరి 27,28 తేదీల్లో ప్రాచ్య పరిశోధన సంస్థ, తెలుగు అధ్యయన శాఖ సంయుక్తంగా మూడవ అంతర్జాతీయ తెలుగు భాష సమావేశాలు నిర్వహించాయి. ఆ సదస్సులో దాదాపు 250 మంది పాత్ర సమర్పకులు తమ పత్రాలు సమర్పించారు. వాటిలో నుంచి గొప్ప ప్రముఖులు రాసిన ఈ వ్యాసాలను ఎంపిక చేసి 34 వ్యాసాలను 324 పుటల్లో ఈ జర్నల్‌ను ఆవిష్కరించారు. ఐఎస్, ఎస్ఎన్ సంఖ్య గల ఈ జర్నల్ 20 దేశాలకు పంపనున్నారు. ఈ జర్నల్‌కు సంపాదకులుగా డైరెక్టర్ ఆచార్య పి.సి.వెంకటేశ్వర్లు, తెలుగు విభాగం అధ్యక్షులు ఆచార్య ఆర్.రాజేశ్వరమ్మ వ్యవహరించారు. సంచాలకులు ఆచార్య వెంకటేశ్వర్లు, తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య రాజేశ్వరమ్మ, ఆర్ డి, డీన్ ఆచార్య నరసింహ, గ్రీవెన్స్ కో ఆర్డినేటర్ ఆచార్య నిస్సార్ అహమ్మద్, డా. రాజశేఖర్, చంద్రశేఖర్, డా. వెంకటేశన్, సిద్దయ్య, డా. సంతోష్, బాషా, శోభన్ బాబు, నాగరాజు పాల్గొన్నారు.